# తొలివార్త
తెలుగు దిన పత్రిక

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

www.epaper.tolivaartha.com



best deal
HEALTH & WEALTH
"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."
We create opportunities | 9640707117 (What's up only)



ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 161 శుక్రవారం 16 - 10 - 2026 వెల : 4/- పేజీలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial


## తాగు, సాగునీటితో పాటు విద్యుత్ సమస్య ఎదుర్కోబోతున్నాం

- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- తెలంగాణలో ఎల్‌నినో పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి మంత్రులు, ఉన్నతాధికారులతో సమావేశం
- ఎల్‌నినో పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై సీఎం రేవంత్ రెడ్డి చర్చ
- ఎల్‌నినో పరిస్థితులకు అంతా సిద్ధం కావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు
- రాబోయే రోజుల్లో గడ్డు పరిస్థితులు తప్పవని హెచ్చరించారు



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 15 :** తెలంగాణ రాష్ట్రంలో ఎల్‌నినో పరిస్థితులపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్షిస్తున్నారు. మంత్రులు, ఉన్నతాధికారులతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఎల్‌నినో పరిస్థితులు, భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తున్నారు. ఎల్‌నినోపై సీఎం సలహాదారు రామకృష్ణారావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎల్‌నినో పరిస్థితులపై రేపు అఖిలపక్షాలతో తెలంగాణ ప్రభుత్వం చర్చించనుంది.ఎల్‌నినో విపత్తు ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలను వణికిస్తోందన్న సీఎం రేవంత్ రెడ్డి శాస్త్రవేత్తలు ఊహించినట్లుగానే పరిస్థితులు చేయిదాటి పోయేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాబోయే రోజుల్లో నీరు, విద్యుత్ కొరతను తీవ్రంగా ఎదుర్కోబోతున్నామని హెచ్చరించారు. అక్టోబర్‌లో ఈ స్థాయి విద్యుత్ వినియోగం చరిత్రలో ఎప్పుడూ లేదని, మార్కెట్‌లో విద్యుత్ ఏ ధరకు దొరికినా కొనేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.రైతులను ఆదుకునేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని, కృష్ణా బేసిన్‌లో నీటి నిల్వలు 72 శాతం తక్కువ ఉన్నాయిని, గోదావరి బేసిన్‌లో నీటినిల్వలు 40 శాతం తక్కువ ఉన్నాయని వెల్లడించారు. చలికాలం రాకముందే రిజర్వాయర్లు - మిగతా 2 లో

## రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు



- రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత కేటీఆర్ తీవ్ర ఆరోపణలు
- ప్రాజెక్టుల్లో సీఎంవో 15 శాతం కమీషన్ డిమాండ్ చేస్తోందని విమర్శ
- ఓ నిర్మాణ సంస్థ ఎండీ రాసిన లేఖను విడుదల చేసిన కేటీఆర్
- ప్రజా సంక్షేమాన్ని వదిలి కాంగ్రెస్ నేతలు దోచుకుంటున్నారని ఫైర్

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 15 :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర అవినీతి ఆరోపణలు చేశారు. రాష్ట్రంలోని ప్రతి ప్రాజెక్టులో ముఖ్యమంత్రి - మిగతా 2 లో



## సింగరేణిని ప్రైవేటీకరణ చేయబోం

- సింగరేణిని ప్రైవేటీకరించబోమని శ్రీధర్‌బాబు స్పష్టీకరణ
- ప్రైవేటీకరణపై విపక్షాల ఆరోపణల్లో నిజం లేదని వెల్లడి
- గత బీఆర్ఎస్ పాలనపై మంత్రి తీవ్ర విమర్శలు
- సింగరేణికి భారీగా బకాయిలు పెట్టారని ఆరోపణ
- ఆధారాలు లేని విమర్శలను పట్టించుకోవద్దని కార్మికులకు సూచన

**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 15 :** సింగరేణి సంస్థను ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు స్పష్టం చేశారు. - మిగతా 2 లో

### ఫిబ్రవరి నాటికి తీవ్ర స్థాయికి
## ఎల్‌నినో ప్రభావం

- తెలంగాణ సీఎస్ సంజయ్ జాజు
- పంటలకు రానున్న 15-20 రోజులు కీలకం
- భూగర్భ జలమట్టాలు పడిపోవడంపై ఆందోళన
- తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశం
- ప్రతి జిల్లాకు నోడల్ అధికారులు



**తొలివార్త, హైదరాబాద్, అక్టోబర్ 15 :** తెలంగాణలో ఎల్‌నినో ప్రభావం ప్రస్తుతం తీవ్రంగా ఉందని, 2027 ఫిబ్రవరి నాటికి అది గరిష్ఠ స్థాయికి చేరే అవకాశం ఉందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో రుతుపవనాలపై గణనీయమైన ప్రభావం పడిందని, ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల వరకు పెరిగాయని చెప్పారు.సంగారెడ్డి జిల్లాలోని సింగూరు జలాశయాన్ని గురువారం సందర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో తాగునీటి లభ్యత, సాగులో ఉన్న పంటల పరిస్థితిని అంచనా వేయడానికి క్షేత్రస్థాయి పర్యటన చేపట్టినట్లు వివరించారు. ప్రస్తుత పరిస్థితులపై గురువారం సాయంత్రం జరిగే మంత్రివర్గ సమావేశంలో విస్తృతంగా చర్చించనున్నట్లు వెల్లడించారు.రానున్న 15 నుంచి 20 రోజులు పంటలకు అత్యంత కీలకమని సీఎస్ పేర్కొన్నారు. పంటలను కాపాడేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూగర్భ జలమట్టాలు గణనీయంగా పడిపోవడంతో విద్యుత్ - మిగతా 2 లో



## ఇరాన్‌పై అమెరికా 'మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్'

- అసలు ఈ ఆయుధం ఎంత శక్తిమంతం?
- ఎంఓఏబీ బరువు సుమారు 9,800 కిలోలు
- అమెరికా వద్ద ఉన్న అతిపెద్ద సంప్రదాయ బాంబుల్లో ఇదొకటి
- లోతైన భూగర్భ నిర్మాణాలను ఛేదించే సామర్థ్యంపై సందేహాలు
- 2017లో అఫ్ఘనిస్థాన్‌లో తొలిసారి యుద్ధంలో ప్రయోగం

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 15 :** ఇరాన్‌పై తదుపరి సైనిక చర్యల విషయంలో అమెరికా భారీ సంప్రదాయ బాంబు - మిగతా 2 లో

### లక్ష్యం నెరవేరింది
## నక్సలిజం ముగిసింది



- కేంద్ర హోంమంత్రి అమిత్ షా
- ఆయుధాలను త్యజించి జనజీవన స్రవంతిలో కలిసిన వాళ్లు తమ జీవితాన్ని పునర్నిర్మించుకోవాలని అమిత్ షా చెప్పారు
- ఒకప్పుడు తుపాకీ మోతలు, బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన బస్తర్ ప్రాంతంలో శాంతి పవనాలు వీచాయని చెప్పారు

**తొలివార్త,ఢిల్లీ, అక్టోబర్ 15 :** నక్సలిజం బస్తర్ ప్రాంతంలో పూర్తిగా అంతరించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. దేశంలో నక్సలిజాన్ని పూర్తిగా నిర్మూలించాలనే సంకల్పంతో ప్రధాని మోదీ 2026 మార్చి 31 గడువును విధించారని, భద్రతా బలగాల కృషితో ఆ లక్ష్యం నెరవేరిందన్నారు. - మిగతా 2 లో

### స్థానిక ఎన్నికల్లోనూ
## కలిసే బరిలోకి



- టీడీపీ-జనసేన మధ్య సీట్ల సర్దుబాటు పూర్తి
- స్థానిక ఎన్నికలపై టీడీపీ-జనసేన చర్చలు సఫలం
- 2024 తరహాలోనే కలిసే పోటీకి నిర్ణయం
- రెండు రోజుల్లో ఉమ్మడి అభ్యర్థుల జాబితా విడుదల చేస్తామన్న నేతలు
- 2029 ఎన్నికల్లోనూ పొత్తు కొనసాగుతుందని స్పష్టం

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 15 :** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన పార్టీలు కలిసి పోటీ చేయనున్నాయి. ఇరు పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు చర్చలు విజయవంతంగా ముగిసినట్లు జనసేన నేతలు బొలిశెట్టి శ్రీనివాస్, వంశీకృష్ణ యాదవ్, చిల్లపల్లి శ్రీనివాస్ వెల్లడించారు. ఉండవల్లిలోని ముఖ్యమంత్రి నివాసంలో బుధవారం రాత్రి జనసేన విప్ పి. హరిప్రసాద్, మరో నేత పెండెం దొరబాబుతో కలిసి వారు మీడియాతో మాట్లాడారు. కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, 2024 అసెంబ్లీ ఎన్నికల స్ఫూర్తితోనే బరిలోకి దిగుతామని వారు స్పష్టం చేశారు.కేవలం గెలుపు అవకాశాలనే ప్రామాణికంగా తీసుకుని సీట్ల కేటాయింపు జరిగిందని వారు తెలిపారు. సీట్ల సంఖ్య కంటే విజయమే తమకు - మిగతా 2 లో

## ఢిల్లీలో సీజేపీ నిరసన.. అడ్డుకోలేమన్న హైకోర్టు

- ఎన్నికల అవకతవకల ఆరోపణలపై సీజేపీ నిరసనకు ఢిల్లీ హైకోర్టు అనుమతి
- కన్నాట్ ప్లేస్‌లో ఆందోళనను నిలువరించాలన్న పిటిషన్‌ను కొట్టివేసిన ధర్మాసనం
- సీజేపీ ఆందోళనలో పాల్గొననున్న ఆమ్ ఆద్మీ పార్టీ
- ఇండియా కూటమి సైతం ఇదే అంశంపై పోరాటం


2 లో..



## వైభవంగా ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు

- లలితా త్రిపుర సుందరిగా బెజవాడ దుర్గమ్మ
- పోటెత్తిన భక్తులు
- అమ్మవారి దర్శనానికి తెల్లవారుజాము నుంచే పోటెత్తిన భక్తులు
- శ్రీచక్ర అధిష్టాన దేవతగా, మోక్ష ప్రదాయినిగా లలితా దేవికి పూజలు
- అమ్మవారిని దర్శించుకుని ఏర్పాట్లను ప్రశంసించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 15 :** విజయవాడ ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో ఐదో రోజైన గురువారం కనకదుర్గమ్మ వారు - మిగతా 2 లో

## రాష్ట్రపతి ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు ఒక సందేశం

- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు
- విజయవాడలో జాతీయ సరస్ మేళాను ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము, సీఎం చంద్రబాబు
- కృష్ణా తీరాన సరస్ మేళా నిర్వహణ ఏపీకి మరింత శోభ తెచ్చిందని సీఎం చంద్రబాబు అన్నారు
- ఇది నారీ శక్తి, నవభారత్ శక్తి, వికసిత్ భారత్‌కు పునాదని చెప్పారు
- గ్రామీణ మహిళల ఉత్పత్తుల కోసం 'స్వయం ఏపీ' బ్రాండ్ ఆవిష్కరణ
- ప్రతి గ్రామాన్ని ఉపాధి కేంద్రంగా మార్చడమే ధ్యేయమని స్పష్టీకరణ



**తొలివార్త,అమరావతి, అక్టోబర్ 15 :** మహిళా శక్తిని సమర్థవంతంగా ఉపయోగించుకుంటేనే వికసిత్ భారత్ లక్ష్యాన్ని చేరుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలోని కృష్ణా తీరాన జాతీయ సరస్ మేళాను రాష్ట్రపతి ప్రారంభించారు. కార్యక్రమంలో పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్, సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రులు శివరాజ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానికంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ తల్లిని, చెల్లిని, అక్కను, భార్యను ప్రోత్సహించాలని వారి ఆలోచనలకు విలువ ఇవ్వాలని కలలు నిజం చేసేందుకు సహకరించాలని సూచించారు.రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు ఒక సందేశమని సీఎం చంద్రబాబు అన్నారు. మహిళలకు సంకల్పం ఉంటే ఎలాంటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహిస్తారని ముర్ము నిరూపించారని కొనియాడారు. మారుమూల ప్రాంతంలో పుట్టి ప్రజాసేవలో ఒక్కో మెట్టు ఎక్కారని జీవితంలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నా ధైర్యాన్ని కోల్పోలేదని అన్నారు. ఇది నారీ శక్తి, నవభారత్ శక్తి, వికసిత్ భారత్‌కు పునాది అని తెలిపారు. కృష్ణా తీరాన సరస్ మేళా నిర్వహణ ఏపీకి మరింత శోభ తెచ్చిందని పేర్కొన్నారు. ఇది కేవలం మేళా కాదని 365 రోజులూ మార్కెట్ ఏర్పాటుకు అవకాశమని చెప్పారు. గ్రామీణ మహిళల ఆదాయం పెంచడం, - మిగతా 2 లో

# సంపాదకీయం

## ఆగ్రహించిన విద్యార్థి!



మరో ఆర్నెల్లలో ఫ్రాన్స్ అధ్యక్ష పదవికి ఎన్నికలు జరగనున్న తరుణంలో ఆ దేశం హైస్కూల్ విద్యార్థుల ఆందోళనలతో అట్టుడుకుతోంది. రాజధాని పారిస్‌లో గత నెల 18న రాజుకున్న ఆందోళన విస్తరించటానికి ఎంతోకాలం పట్టలేదు. వేలాదిమంది విద్యార్థులనూ, ఉపాధ్యాయులనూ అరెస్టు చేయగా... బాష్పవాయు గోళాలు, స్టన్ గ్రెనేడ్‌లు, రబ్బరు బుల్లెట్లు ప్రయోగించటంతో వందలాదిమంది పిల్లలు, ఉపాధ్యాయులు గాయపడ్డారు. ఉద్యమం వల్ల వేలాది పాఠశాలలు మూతబడ్డాయి. కొన్నిచోట్ల పాఠశాల భవనాలకు గుర్తుతెలియని వ్యక్తులు నిప్పెట్టగా, తమపై సాగిస్తున్న హింసను సమర్థించుకోవటానికి పోలీసులే ఆ పని చేస్తున్నారని ఉద్యమకారుల ఆరోపణ. ఎన్నికలు ముంగిట్లో పెట్టుకుని ఏ ప్రభుత్వమూ జనంతో తగాదా పడదు. కానీ అధ్యక్షుడు ఇమానియేల్ మాక్రాన్ ఇందుకు విరుద్ధం. వరసగా 2017, 2022 అధ్యక్ష ఎన్నికల్లో గెలుపొందిన ఆయన ఎటూ రాజ్యాంగ ప్రకారం మూడో దఫా పోటీ చేయడానికి లేదు. కనుకనే నిర్లిప్తతను ప్రదర్శిస్తున్నట్టు కనబడుతోంది. మన దేశంలో ఆమధ్య కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) నాయకులు యూపీ, గుజరాత్, రాజస్తాన్, మహారాష్ట్ర తదితరచోట్ల బడుల్ని సందర్శించి పశువుల పాకల్లో తరగతులు నడవడం, టీచర్లు లేకపోవటం, శిథిలావస్థకు చేరుకున్న భవనాల్లో పిల్లలు బిక్కుబిక్కుమంటూ చదువుకోవడం వంటి దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో పెట్టారు. ఆ తర్వాత సీజేపీ నేతలపై దాడులు, అరెస్టులు మొదలయ్యాయి. ఎంతో అభివృద్ధి సాధించిందని అందరూ అనుకునే ఫ్రాన్స్‌లో సైతం బడులు ఇలాగే అఘోరించాయని వస్తున్న వార్తలు దిగ్భ్రాంతి కలిగిస్తున్నాయి. చాలా పాఠశాలలకు టీచర్ల కొరత. దీనికితోడు కూలిన గోడలు, విరిగిన కిటికీలు, లీకవుతున్న పైకప్పులు, సరిగా పనిచేయని హీటింగ్ వ్యవస్థలు వెక్కిరిస్తున్నాయి. తరగతి గదులు కిక్కిరిసిపోతున్నాయని, అందువల్ల టీచర్లు శ్రద్ధ పెట్టలేకపోతున్నారని పిల్లల ఆరోపణ. ఫ్రాన్స్‌లో ప్రత్యేక శ్రద్ధ అవసరమైన ప్రాథమిక పాఠశాలల్లో తరగతికి 12నుంచి 24మంది లోపు పిల్లలుండాలని, సాధారణ పాఠశాలల్లో ఈ సంఖ్య 22--26 మధ్య ఉండొచ్చని నిర్దేశించారు. చిత్రమేమంటే ఈసారి అధికారంలోకి రావాలని ఆరాటపడే లీపెన్ నేతృత్వంలోని అతి మితవాద పక్షం విద్యార్థుల్ని తప్పుబడుతోంది. పాలకులు నియంతలైనప్పుడు తిరగబడాలని ప్రపంచానికి బోధించింది ఫ్రాన్సే. రాజరికాన్నీ, భూస్వామ్య వ్యవస్థనూ సమాధి చేసిన బాస్టిల్ కోట ముట్టడి 1789 జూలై 14న పారిస్‌లో జరిగిన భారీ ర్యాలీ పర్యవసానమే. అంతవరకూ ప్రపంచ చరిత్రలో జనం ఇలా సామూహిక ప్రదర్శన నిర్వహించిన దాఖలా లేదు. 1968లో పతనమవుతున్న విద్యాప్రమాణాలనూ, ఉన్నత విద్యాసంస్థల్లో సదుపాయాల లేమినీ ప్రశ్నిస్తూ విద్యార్థులు భారీ ఉద్యమాన్ని నిర్వహించారు. డీజిల్ ధరలు పెంచే ప్రతిపాదనను నిరసిస్తూ 2018--2020 మధ్య జరిగిన 'యెల్లో వెస్ట్' ఉద్యమం సాగింది. ఈ ఉద్యమాల నుంచి ప్రస్తుత పాలకులు నేర్చుకున్నదేమీ లేదు. ఈయూ నుంచి బ్రిటన్ వైదొలగాక ఫ్రాన్స్ రెండో అతి పెద్ద ఆర్థికవ్యవస్థ. అయినా విద్యారంగం గుడ్లు తేలేస్తున్నది. అంతేకాదు... వైద్యం, పెన్షన్లు, ఇతర సామాజిక సేవా రంగాలూ నానాటికీ క్షీణిస్తున్నాయి. మరోపక్క రక్షణ రంగానికి కేటాయింపులు భారీగా పెరిగాయి. మాక్రాన్ తొలి ఏలుబడి నాటికి 3,500 కోట్ల డాలర్లుండే రక్షణ బడ్జెట్ ఇప్పుడు 7,100 కోట్ల డాలర్లు! రష్యాను 'ఎప్పటికైనా' జయించాలన్న తాపత్రయంతో నాటో భాగస్వామ్య దేశాలన్నిటికీ ఈ ఉన్మాదం పట్టుకుంది. ఫ్రాన్స్ అప్పు 3 లక్షల 60 వేల కోట్ల డాలర్ల పైమాటే. దాని జీడీపీలో ఇది 119 శాతం. బడ్జెట్ లోటు జీడీపీలో 5.4 శాతం. ఈయూ విధించిన పరిమితి కేవలం 3 శాతం. ప్రభుత్వం ఖర్చుల కోసం బాండ్లు వేలం వేస్తే కొనే నాథుడే లేడంటే పరిస్థితి ఎంత దిగజారిందో తెలుస్తుంది. ఫ్రాన్స్ వాలకంతో ఈయూ సభ్య దేశాలు లబోదిబోమంటున్నాయి. ఆ సంక్షోభం వల్ల యూరో విలువ పడిపోయి, ఆర్థిక వ్యవస్థలు దెబ్బతింటున్నాయని మొత్తుకుంటున్నాయి. అందుకే ఈ పార్లమెంటు సమావేశాల్లో 'కఠినమైన బడ్జెట్ కోతలు' విధించటానికి ప్రభుత్వం సిద్ధపడుతుండగా, ఈలోగా విద్యార్థి ఉద్యమం వచ్చిపడింది. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొనకపోతే ఈ సంక్షోభం మరింత విస్తరిస్తుంది.

# రాష్ట్రపతి ముర్ము జీవితం ప్రతి ఆడబిడ్డకు ఒక సందేశం



**మొదటిపేజీ తరువాయి -** పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం ఈ మేళా లక్ష్యమని సీఎం చంద్రబాబు అన్నారు."మహిళలను శక్తి స్వరూపులుగా చూసే పుణ్యభూమి మనదేశం. మహిళలు లబ్ధిదారులు మాత్రమే కాదు సంపద సృష్టికర్తలుగా చూస్తున్నాం. 6 కోట్ల మంది లఖ్‌పతి దీదీలను చేయాలనే కేంద్ర ఆశయం సాధ్యమవుతుంది. డ్వాక్రా సంఘాల వద్ద రూ.28 వేల కోట్ల కార్పస్ ఉంది. ప్రస్తుతం రూ.లక్ష కోట్ల టర్నోవర్ రూ.10 లక్షల కోట్ల స్థాయికి చేరాలి. త్వరలో 10 లక్షల మంది ఆడబిడ్డలను పారిశ్రామికవేత్తలుగా చూడబోతున్నాం. కొత్త వ్యాపారాలకు అవకాశాలు సృష్టించాలి. నిన్నటి పొదుపు సంఘాలు నేటి వ్యాపార సంస్థలు రేపటి అంతర్జాతీయ బ్రాండ్లు కావాలి. మహిళా సాధికారతకు ప్రధాని మోదీ అహర్నిశలు శ్రమిస్తున్నారని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల మహిళలను లఖ్‌పతి దీదీలుగా మార్చడమే కాకుండా కరోడ్‌పతీలుగా అభివృద్ధి చేయడమే ప్రధాని లక్ష్యమన్నారు. ఇప్పటికే 3 కోట్ల మందిని లఖ్‌పతి దీదీలుగా తీర్చిదిద్దామన్న కేంద్రమంత్రి 6 కోట్ల లఖ్‌పతి దీదీలను తయారు చేయడమే సంకల్పమని చెప్పారు. ఇకపై ప్రతీ రాష్ట్రంలోనూ సరస్ మేళాను నిర్వహిస్తామని ఇందుకు విజయవాడను ప్రయోగశాలగా మారుస్తామన్నారు. ప్రధాని మోదీ నినాదం వోకల్ ఫర్ లోకల్‌కు విజయవాడ జాతీయ సరస్ మేళా నిదర్శనమని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తెలిపారు. దేశ నలుమూలల నుంచి 1500 మంది మహిళలు ఉత్పత్తులు ప్రదర్శిస్తున్నారని ఈ వేదిక నారీశక్తికి ప్రతిరూపమన్నారు. మహిళలు కేవలం మార్కెట్‌కు వెళ్లే వారిగా కాకుండా మార్కెట్‌ను సృష్టించేవారిగా ఎదగాలన్నదే లక్ష్యమన్నారు. మహిళలు తయారు చేసిన ఉత్పత్తులకు మంచి ధర రావాలని మార్కెటింగ్ సదుపాయం కల్పించేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

## లక్ష్యం నెరవేరింది నక్సలిజం ముగిసింది

**మొదటిపేజీ తరువాయి -** ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వ పాలనకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన 'సేవా సంకల్ప అభియాన్' కార్యక్రమంలో భాగంగా, దివ్యాంగులు, నక్సల్ బాధితులకు సాయం అందించే కార్యక్రమంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అమిత్ షా పాల్గొన్నారు. దేశంలో నక్సలిజాన్ని నిర్మూలించడం మాత్రమే సరిపోదని ప్రభావిత ప్రాంతాల్లోని ప్రజల



సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయుధాలను వదిలి జనజీవన స్రవంతిలో కలిసిన వాళ్లు తమ జీవితాన్ని పునర్నిర్మించుకోవాలని చెప్పారు. ఒకప్పుడు తుపాకీ మోతలు, బాంబు పేలుళ్లతో దద్ధరిల్లిన బస్తర్ ప్రాంతంలో శాంతి పవనాలు వీచాయని షా చెప్పారు. నక్సలిజంలో మిగిలిన ఆనవాళ్లను కూడా పూర్తిగా తుడిచిపెట్టి, బస్తర్‌ను ప్రశాంతమైన, అభివృద్ధి చెందిన ప్రాంతంగా మార్చడానికి కేంద్రం పట్టుదలతో ఉందన్నారు. అదే సమయంలో కాంగ్రెస్?పై తీవ్ర విమర్శలు గుప్పించారు. ఛత్తీస్‌గఢ్‌లో దశాబ్దాలు పాలించిన కాంగ్రెస్ పార్టీ కనీసం ప్రాథమిక సదుపాయాలు కల్పించడంలో విఫలమైందని ఆరోపించారు. కానీ, ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం మాత్రం మౌలిక వసతులు, సౌకర్యాలను మెరుగుపరచడానికి నిరంతరం కృషి చేస్తోందని వెల్లడించారు. హింసాత్మక ప్రాంతాల్లో సాధారణ స్థితి, గిరిజన సంస్కృతిని పునరుద్ధరించడానికి ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వంతో కలిసి కేంద్రం పలు చర్యలు తీసుకుంటున్నట్లు అమిత్ షా వివరించారు."ఐదు దశాబ్దాల పాటు నక్సలిజం ఎంతటి విధ్వంసాన్ని సృష్టించిందో, బస్తర్?లోని పేద ఆదివాసులను ఏ స్థాయిలో నష్టపరిచిందో ప్రపంచం మొత్తం ఈ గణాంకాల ద్వారా తెలుసుకోగలదు. ఏదైనా ఒక నిర్దోషి అయిన పౌరుడిని, వారి స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ఐఈడీ బాంబులు అమర్చి వారి చేతులు, కాళ్లు విసిరేస్తే అంతకంటే పెద్ద మానవ హక్కుల ఉల్లంఘన మరొకటి ఉండదు. నరేంద్ర మోదీ ప్రభుత్వానికి ఒక దృఢ సంకల్పం ఉంది. 2026 మార్చి 31 నాటికి దేశం నుంచి నక్సలిజాన్ని పూర్తిగా అంతం చేస్తామని చెప్పాం. అనుకున్నట్లుగానే ఈ రోజు దేశంలో నక్సలిజం అంతమైపోయిందని చెప్పడానికి నాకు ఎంతో ఆనందంగా ఉంది. నక్సలిజం వల్ల గత ఐదు దశాబ్దాలుగా ఆ ప్రజలు పడిన వేదనను మనం అంతం చేయలేం. ఆ బాధలు ఎవరినైతే గాయపరిచాయో, వారికి మనం ఓదార్పునివ్వాలి. వారిని నిలబెట్టేందుకు ప్రయత్నం చేయాలి. వారు ఆత్మగౌరవంతో జీవించేలా తగిన ఏర్పాట్లు చేయాలి.

## ఇరాన్‌పై అమెరికా 'మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్'

**మొదటిపేజీ తరువాయి -**

'మదర్ ఆఫ్ ఆల్ బాంబ్స్' (ఎంఓఏబీ)ను ఉపయోగించే అవకాశాలను పరిశీలిస్తున్నట్లు సీఎన్ఎన్ కథనం వెల్లడించింది. ఇరాన్‌లోని భూగర్భ అణు సంబంధిత కేంద్రాలే లక్ష్యంగా ఈ ఆయుధాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు సమాచారం. అయితే, భారీ పేలుడు సృష్టించగల ఈ బాంబు.. భూమి లోతుల్లో, గ్రానైట్ వంటి దృఢమైన పొరలతో రక్షణ కల్పించిన కేంద్రాలను ధ్వంసం చేయగలదా అన్నది సందేహాస్పదంగా మారింది. ఎంఓఏబీ పూర్తి పేరు 'జీబీయూ-43/బీ మాసివ్ ఆర్డినెన్స్ ఎయిర్ బ్లాస్ట్'. అమెరికా ఆయుధాగారంలో ఉన్న అతిపెద్ద అణ్వస్త్రేతర సంప్రదాయ బాంబుల్లో ఇదొకటి. దీని బరువు సుమారు 9,800 కిలోలు. భూమికి సమీపంలో భారీ పేలుడు సృష్టించి, విశాలమైన ప్రాంతంలో ఉన్న లక్ష్యాలను ధ్వంసం చేయడం దీని ప్రధాన ఉద్దేశం. సుమారు తొమ్మిది నగర బ్లాకులకు సమానమైన ప్రాంతంపై ప్రభావం చూపగలదని అంచనా. భూగర్భంలో లోతుగా ఉన్న లక్ష్యాలను ఛేదించేందుకు రూపొందించిన బంకర్ బస్టర్ బాంబుల్లా ఎంఓఏబీ పనిచేయదు. ఇది భూమిలోకి చొచ్చుకెళ్లి పేలడం కంటే, గాలిలో లేదా భూమికి పైన పేలుడు సృష్టించి విశాల ప్రాంతంలో విధ్వంసం కలిగించేలా రూపొందించారు. ఇరాక్ యుద్ధ సమయంలో అభివృద్ధి చేసిన ఈ ఆయుధాన్ని అమెరికా తొలిసారిగా 2017 ఏప్రిల్‌లో ఆఫ్ఘనిస్థాన్‌లో ఐఎస్ ఉగ్రవాదుల సొరంగాల సముదాయంపై ప్రయోగించింది. ఇరాన్‌లోని పికాక్స్ మౌంటైన్ వద్ద ఉన్నట్లు అనుమానిస్తున్న భూగర్భ కేంద్రంపై దాడి చేసేందుకు ఈ బాంబును ఉపయోగించే అవకాశాన్ని అమెరికా సైనిక అధికారులు పరిశీలిస్తున్నట్లు సీఎన్ఎన్ పేర్కొంది. ఇరాన్ అణు కార్యక్రమానికి సంబంధించిన కీలక భాగాలను అక్కడ నిల్వ చేసినట్లు అమెరికా, ఇజ్రాయెల్ భావిస్తున్నాయి. అయితే, మందపాటి గ్రానైట్ పొరలు, ఇతర రక్షణ నిర్మాణాలతో భద్రపరిచిన కేంద్రాలను ఎంఓఏబీ ధ్వంసం చేయలేకపోవచ్చని సైనిక ప్రణాళికలపై అవగాహన ఉన్న వర్గాలు తెలిపాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇరాన్‌పై తదుపరి సైనిక చర్యల కోసం భారీ దాడికి ప్రణాళికలను సిద్ధం చేయాలని సైన్యాన్ని ఆదేశించినట్లు సమాచారం. ఇరాన్ ఇంధన మౌలిక సదుపాయాలపై దాడులు, అణు సంబంధిత లక్ష్యాలపై చర్యలు కూడా ఈ ప్రతిపాదనల్లో ఉన్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో, యుద్ధాన్ని ముగించేందుకు మార్గాలను అన్వేషిస్తున్న అమెరికా ప్రభుత్వంపై దేశీయంగా రాజకీయ ఒత్తిడి పెరుగుతోంది. నవంబర్ 3న అమెరికా మధ్యంతర ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఇరాన్‌తో యుద్ధం రాజకీయంగా కీలక అంశంగా మారింది. ఎన్నికలకు ముందు మళ్లీ దాడులు జరపబోమని ట్రంప్ బహిరంగంగా సంకేతాలిచ్చినప్పటికీ, ఆ నిర్ణయం కొనసాగుతుందా అనే విషయంలో వైట్‌హౌస్‌లోని కొందరు సలహాదారులకు సందేహాలు ఉన్నట్లు సీఎన్ఎన్ తెలిపింది.

# ఢిల్లీలో సీజేపీ నిరసన.. అడ్డుకోలేమన్న హైకోర్టు

**మొదటిపేజీ తరువాయి -** ఎన్నికల అక్రమాల ఆరోపణలపై కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) తలపెట్టిన నిరసనకు ఢిల్లీ హైకోర్టు అనుమతించింది. అక్టోబర్ 16 (శుక్రవారం) ఢిల్లీ నడిబొడ్డున ఉన్న కన్నాట్ ప్లేస్ సెంట్రల్ పార్క్‌లో జరగనున్న ఈ ఆందోళనను నిలువరించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చింది. నిరసనను చట్టప్రకారం నియంత్రించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఢిల్లీ పోలీసులు ఇచ్చిన హామీని కోర్టు నమోదు చేసుకుంది. దసరా పండుగ సీజన్‌లో ఈ నిరసన వల్ల తమ వ్యాపారాలు దెబ్బతింటాయని, తద్వారా తీవ్రంగా నష్టపోతామని ఓ వీధి వ్యాపారి హైకోర్టును ఆశ్రయించారు. కన్నాట్ ప్లేస్ నిరసనలకు వేదిక కాదని, ఈ ఆందోళనను నిలిపివేయాలని ఆయన తరఫు న్యాయవాది వాదించారు. అయితే, సీజేపీ కార్యకలాపాలను నియంత్రించేందుకు ఇప్పటికే తగిన చర్యలు తీసుకున్నామని అదనపు సొలిసిటర్ జనరల్ చేతన్ శర్మ కోర్టుకు విన్నవించారు. ఈ వాదనలు విన్న తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నితిన్ వాసుదేవ్ సాంబ్రే, జస్టిస్ సంజయ్ శర్మలతో కూడిన ధర్మాసనం, నిరసనను నిలిపివేయడానికి నిరాకరించింది. మరోవైపు, సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే గురువారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఎన్నికల అక్రమాలపై గళమెత్తుతున్న విద్యార్థులు, యువతను పోలీసులు ఈడ్చిపారేస్తున్నారని ఆరోపించారు. వారికి మద్దతుగా వచ్చిన రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్ వంటి ప్రతిపక్ష నేతలను సైతం నిర్బంధించారని విమర్శించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను ప్రధాని మోదీ వెనకేసుకొస్తున్నారని ఆయన ఆరోపించారు. సీజేపీ పిలుపునిచ్చిన ఈ నిరసనలో తాము కూడా పాల్గొంటామని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించింది. నిరసనకారులు జాతీయ జెండాలతో తరలిరావాలని దీప్కే పిలుపునిచ్చారు. ఇదే సమయంలో, ఓటర్ల జాబితా సవరణకు సంబంధించి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఇతర ఇండియా కూటమి నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై సుప్రీంకోర్టు స్పందిస్తూ ఎన్నికల సంఘానికి, కమిషనర్లకు నోటీసులు జారీ చేసింది. అక్టోబర్ 12న ఇండియా కూటమి నేతలు సుప్రీంకోర్టు ప్రాంగణంలో మార్చ్ నిర్వహించడంపై దాఖలైన మరో పిటిషన్‌పైనా సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా "న్యాయవ్యవస్థను ఎవరూ బెదిరించలేరు" అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆ నిరసన నాటి సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని అధికారులను ఆదేశించారు.

## సింగరేణిని ప్రైవేటీకరణ చేయబోం

**మొదటిపేజీ తరువాయి -** సంస్థను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెడుతున్నారంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణల్లో ఏమాత్రం వాస్తవం లేదని కొట్టిపారేశారు. సింగరేణి భవిష్యత్తుపై కార్మికులు గానీ, ప్రజలు గానీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. సీఎల్పీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై మంత్రి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాలనలో సింగరేణిని కేసీఆర్ కుటుంబం సొంత సంస్థలా మార్చుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ హయాంలో కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని, సంస్థకు భారీగా బకాయిలు పెట్టి ఆర్థికంగా దెబ్బతీశారని విమర్శించారు. అప్పట్లో సంస్థను నిర్వీర్యం చేసిన నాయకులు, ఇప్పుడు కార్మికుల సంక్షేమం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని వ్యాఖ్యానించారు. సింగరేణి సంస్థ ప్రతిష్ఠను దెబ్బతీయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని మంత్రి మండిపడ్డారు. ఆధారాలు లేని విమర్శలను ప్రజలు, కార్మికులు పట్టించుకోవద్దని సూచించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వమే సింగరేణిని కాపాడిందని, ఇప్పుడు కూడా సంస్థ ప్రయోజనాలను పరిరక్షించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని పునరుద్ఘాటించారు. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను పూర్తి స్థాయిలో నడిపిస్తామని ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు హామీ ఇచ్చారు. వాస్తవాలు తెలుసుకోకుండా, ఎలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వంపై దుష్ప్రచారం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు.

## తాగు, సాగునీటితో పాటు విద్యుత్ సమస్య ఎదుర్కోబోతున్నాం

**మొదటిపేజీ తరువాయి -** ఎండిపోతున్నాయని, రిజర్వాయర్ల నుంచి 24వేల గ్రామాలకు తాగునీరు అందించాల్సి ఉందని, నీటి కొరత వల్ల 12 లక్షల ఎకరాల పంటలకు నష్టం జరిగే అవకాశం ఉందని, హైదరాబాద్‌కు నీరు అందించే జలశయాల్లో కూడా నీరు లేదని వివరించారు. యాసంగిలో ఆరుతడి పంటలు మాత్రమే వేసుకోవాలని రైతులకు రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.



ఎండల తీవ్రత వల్ల విద్యుత్ వినియోగం విపరీతంగా పెరిగిందని, సగటుపై అదనంగా 5వేల మెగావాట్ల విద్యుత్ వాడకం పెరిగిందని, మార్చిలో ఉండాల్సిన ఎండలు అక్టోబర్‌లోనే ఉన్నాయని తెలిపారు. ఎల్‌నినోను ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రులు, ఉన్నతాధికారులతో రేవంత్ రెడ్డి సమావేశమయ్యారు. ఎల్‌నినోపై సీఎం సలహాదారు రామకృష్ణారావు పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఎల్‌నినో పరిస్థితులపై రేపు అఖిలపక్షాలతో తెలంగాణ ప్రభుత్వం చర్చించనుంది.

# 'సర్' వివాదం.. 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో 'స్పెషల్ సమ్మరీ రివిజన్'

**తెలుగు రాష్ట్రాలకు త్వరలో ప్రకటన**

**ఓటర్ల జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై తీవ్ర వివాదం**

**17 రాష్ట్రాల్లో స్పెషల్ సమ్మరీ రివిజన్‌కు ఈసీ ఆదేశం**

**2027 జనవరి 1ని అర్హత తేదీగా నిర్ణయించిన ఎన్నికల సంఘం**

**ఏపీ, తెలంగాణ సహా పలు రాష్ట్రాలకు తర్వాత షెడ్యూల్ ప్రకటన**

దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితా 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' (సర్) ప్రక్రియపై చెలరేగుతున్న వివాదాల నేపథ్యంలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) కీలక నిర్ణయం తీసుకుంది. 'సర్' నిర్వహణలో తలెత్తిన లోపాలను సరిదిద్దే లక్ష్యంతో, 17 రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల్లో ఓటర్ల జాబితాకు "స్పెషల్ సమ్మరీ రివిజన్" (ఎస్ఎస్ఆర్) చేపట్టాలని గురువారం ఆదేశాలు జారీ చేసింది. కొత్తగా ఓటు హక్కు పొందే యువతతో పాటు, సాంకేతిక కారణాల వల్ల జాబితాలో పేర్లు నమోదు కాని వారిని చేర్చేందుకు ఈ ప్రక్రియ దోహదపడనుంది. ఛఓ పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, బీహార్, తమిళనాడు వంటి కీలక రాష్ట్రాలు ఈ జాబితాలో ఉన్నాయి. 2027 జనవరి 1వ తేదీని అర్హత తేదీగా ఎన్నికల సంఘం నిర్ణయించింది. తాజా షెడ్యూల్ ప్రకారం, నవంబర్ 12న ముసాయిదా ఓటర్ల జాబితాను ప్రచురించి, అభ్యంతరాల స్వీకరణ అనంతరం 2027 జనవరి 4న తుది జాబితాను విడుదల చేస్తారు. కాగా, 2027 ఫిబ్రవరి నాటికి ఉత్తరప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో ఈ ప్రక్రియ ప్రాధాన్యత సంతరించుకుంది. 'సర్' ప్రక్రియలో భాగంగా భారీస్థాయిలో ఓటర్ల పేర్లను తొలగించడంపై ప్రతిపక్షాలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. ముఖ్యంగా, ఫారం-6తో పాటు ఓటర్లు ఒక అదనపు డిక్లరేషన్ సమర్పించాలన్న నిబంధన వివాదానికి కేంద్ర బిందువుగా మారింది. సుమారు 20 ఏళ్ల క్రితం జరిగిన 'సర్' వివరాలతో ప్రస్తుత దరఖాస్తుదారుల తల్లిదండ్రుల వివరాలను అనుసంధానం చేయాలని కోరడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. ఈ నిబంధనలు అసంబద్ధంగా ఉన్నాయని, ఓటర్లను ఇబ్బందులకు గురిచేసేలా ఉన్నాయని ఆరోపిస్తున్నాయి. ఈ వివాదం నేపథ్యంలో 'ఇండియా' కూటమి పార్టీలు, కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వంటి యువజన సంఘాలు ఢిల్లీలో నిరసనలు చేపట్టాయి. తక్షణమే చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం 'సర్' ప్రక్రియ కొనసాగుతున్న లేదా ఇటీవలే పూర్తయిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర, హర్యానా, ఢిల్లీ సహా పలు రాష్ట్రాల్లో 'ఎస్ఎస్ఆర్' షెడ్యూల్‌ను త్వరలో ప్రకటిస్తామని ఎన్నికల సంఘం స్పష్టం చేసింది. అదేవిధంగా, వాతావరణ పరిస్థితుల దృష్ట్యా ఇప్పటివరకు 'సర్' ప్రారంభం కాని హిమాచల్ ప్రదేశ్, జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలో కూడా ఓటర్ల జాబితా సవరణ షెడ్యూల్‌ను తగిన సమయంలో వెల్లడిస్తామని ఈసీ తన ఉత్తర్వుల్లో పేర్కొంది. సెప్టెంబర్ 29న ఇచ్చిన ఆదేశాల మేరకు, అర్హులైన ప్రతి ఒక్కరినీ ఓటరుగా నమోదు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని రాష్ట్రాల అధికారులకు సూచించినట్లు ఈసీ గుర్తు చేసింది.

## స్థానిక ఎన్నికల్లోనూ కలిసే బరిలోకి

**మొదటిపేజీ తరువాయి -** ముఖ్యమని పేర్కొన్నారు. మరో రెండు రోజుల్లో ఏ పార్టీ ఎక్కడెక్కడ పోటీ చేస్తుందనే వివరాలతో పాటు, ఉమ్మడి అభ్యర్థుల జాబితాను కూడా విడుదల చేస్తామని వెల్లడించారు. ఇరు పార్టీల కార్యకర్తల మనోభావాలు దెబ్బతినకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 2024 ఎన్నికల్లో ప్రజలు కూటమిని విశ్వసించి ఓటేశారని, ఆ తీర్పును తాము గౌరవిస్తామని నేతలు పేర్కొన్నారు. కూటమిలో విభేదాలు ఉన్నాయంటూ సాగుతున్న ప్రచారానికి తావు ఇవ్వకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. ఇదే పొత్తు 2029 ఎన్నికల్లోనూ కొనసాగుతుందని వారు స్పష్టం చేశారు. జనసేన అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆలోచనలకు అనుగుణంగానే సీట్ల సర్దుబాటు జరిగిందని నేతలు వివరించారు.

## ఫిబ్రవరి నాటికి ఎల్‌నినో ప్రభావం తీవ్ర స్థాయికి

**మొదటిపేజీ తరువాయి -** సరఫరా ఉన్నప్పటికీ కొన్ని ప్రాంతాల్లో నీరు అందుబాటులో ఉండకపోవచ్చని తెలిపారు. అందువల్ల తాగునీటి అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ప్రతి జిల్లాకు నోడల్ అధికారులను నియమిస్తున్నట్లు వెల్లడించారు. జిల్లా కలెక్టర్ల పర్యవేక్షణలో విద్యుత్, వ్యవసాయ శాఖల అధికారులు రైతులకు అందుబాటులో ఉండి, పరిస్థితులకు అనుగుణంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. వ్యవసాయ అవసరాలకు నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖను ఆదేశించారు. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు తగ్గుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని సీఎస్ సూచించారు. హైదరాబాద్‌తో పాటు సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు తాగునీటి సరఫరాలో అంతరాయం కలగకుండా రూపొందించిన ప్రణాళికలను సమర్థంగా అమలు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు. రాబోయే 15 రోజుల నీటి లభ్యతను అంచనా వేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వాతావరణ మార్పులు పంటలపై చూపే ప్రభావాన్ని వ్యవసాయ, విద్యుత్, సాగునీటి శాఖలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని చెప్పారు. అధికారులు క్షేత్రస్థాయిలో రైతులు, స్థానిక ప్రజలను కలిసి వారి అవసరాలను తెలుసుకోవాలని, ప్రభుత్వం చేపడుతున్న ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

## వైభవంగా ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు

**మొదటిపేజీ తరువాయి -** శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు. అమ్మవారిని ఈ రూపంలో దర్శించుకునేందుకు తెల్లవారుజామున 4 గంటల నుంచే భక్తులు భారీ సంఖ్యలో క్యూలైన్లలో వేచి ఉన్నారు. శ్రీచక్ర అధిష్టాన దేవతగా, పంచదశాక్షరీ మంత్రానికి అధిదేవతగా లలితా దేవిని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఆరాధిస్తారు. ప్రకృతి శక్తి స్వరూపిణి అయిన అమ్మవారిని ఈ రోజు దర్శించుకుంటే సకల సంపదలు, సౌభాగ్యాలు చేకూరుతాయని, మోక్షం సిద్ధిస్తుందని భక్తుల ప్రగాఢ విశ్వాసం. చిరునవ్వులు చిందిస్తూ, చేత చెరుకుగడను ధరించి, పరమశివుని అంకపీఠంపై ఆసీనురాలై ఉన్న అమ్మవారికి ఇరువైపులా లక్ష్మీ సరస్వతులు వింజామరలు వీస్తున్నట్లుగా ఈ అలంకారాన్ని తీర్చిదిద్దారు. రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ ఉదయం అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. దుర్గమ్మను దర్శించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సామాన్య భక్తుల కోసం ఆలయ అధికారులు చేసిన ఏర్పాట్లు సంతృప్తికరంగా ఉన్నాయని ఆయన ప్రశంసించారు.

## రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ తీవ్ర ఆరోపణలు

**మొదటిపేజీ తరువాయి -** కార్యాలయం (సీఎంవో) ఏకంగా 15 శాతం కమీషన్ డిమాండ్ చేస్తోందని, ఇది అవినీతి పరాకాష్ఠ అని ఆయన తీవ్రంగా విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి, కేవలం సొంత ఖజానా నింపుకోవడమే లక్ష్యంగా పనిచేస్తోందని ధ్వజమెత్తారు. తన ఆరోపణలకు బలం చేకూరుస్తూ, ఆర్‌వీఎం కన్‌స్ట్రక్షన్స్ సంస్థ ఎండీ 2026 అక్టోబర్ 13న రాసినట్లు చెబుతున్న ఒక లేఖను కేటీఆర్ సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు. హైదరాబాద్ గ్రోత్ కారిడార్ లిమిటెడ్ (హెచ్‌జీసీఎల్) రేడియల్ రోడ్-2 టెండర్ల ప్రక్రియలో భారీ అక్రమాలు చోటుచేసుకున్నాయని ఆయన ఆరోపించారు. సుశీ ఇన్‌ఫ్రా వంటి అర్హత కలిగిన సంస్థలను ఉద్దేశపూర్వకంగా అనర్హులుగా ప్రకటించి, ప్రభుత్వ పెద్దలకు అనుకూలమైన సంస్థలకు కాంట్రాక్టులు కట్టబెడుతున్నారని ఆయన పేర్కొన్నారు. ముడుపులు చెల్లించిన తర్వాతే బిల్లులు విడుదల చేస్తున్నారని, ఈ కమీషన్ల దందా వల్లే అభివృద్ధి పనులు కుంటుపడుతున్నాయని కేటీఆర్ విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, మౌలిక సదుపాయాలు, ప్రజా సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని, కేవలం వ్యక్తిగత లాభం, దోపిడీపైనే దృష్టి సారించిందని మండిపడ్డారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
ప్రజా గళం మా కలం.....
తెలుగు దిన పత్రిక
www.tolivartha.com
www.epaper.tolivartha.com

## పోచంపల్లిలో నూతన ధ్యాన

# మందిర పిరమిడ్ నిర్మాణానికి భూమిపూజ

**మానసిక ప్రశాంతతకు ధ్యానం ఎంతో అవసరం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**





**పోచంపల్లి, అక్టోబర్ 15 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి పట్టణంలో ది పోచంపల్లి స్పిరిట్యువల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నూతన ధ్యాన మందిర పిరమిడ్ నిర్మాణానికి గురువారం నిర్వహించిన భూమిపూజ, శంకుస్థాపన కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నేటి ఉరుకుల పరుగుల జీవితంలో ప్రతి ఒక్కరికీ మానసిక ప్రశాంతత ఎంతో అవసరమని అన్నారు. ధ్యానం మనస్సును ప్రశాంతంగా ఉంచడంతోపాటు ఏకాగ్రతను పెంపొందించడానికి, మానసిక ఒత్తిడిని తగ్గించుకోవడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో కొంత సమయాన్ని ధ్యానానికి కేటాయించాలని సూచించారు. పోచంపల్లిలో నిర్మించనున్న నూతన ధ్యాన మందిర పిరమిడ్ నిర్మాణం త్వరగా పూర్తయి ప్రజలకు ఉపయోగపడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన ది పోచంపల్లి స్పిరిట్యువల్ ట్రస్ట్ ప్రతినిధులను అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు, వైస్ చైర్‌పర్సన్ కొయ్యడ రజిని–శ్రీనివాస్, పోచంపల్లి, జూలూరు పీఏసీఎస్ చైర్మన్లు పాక మల్లేష్ యాదవ్, కళ్లెం రాఘవరెడ్డి, చేనేత సహకార సంఘం అధ్యక్షుడు భారత లవకుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సామ మధు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వంగూరి పాండు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, ట్రస్ట్ ప్రతినిధులు, నిర్వాహకులు, ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## 20వ వార్డు బంగారిగడ్డలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**అర్హులైన లబ్ధిదారులకు కార్డుల పంపిణీ**

**20వ వార్డు కౌన్సిలర్ ఎండి.హన్నుబాయ్**

**కో-అప్షన్ మెంబర్ ఎండి. బాబా షరీఫ్**



**చౌటుప్పల్ అక్టోబర్ 15 ( తొలివార్త ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని 20వ వార్డు బంగారిగడ్డలో గురువారం స్థానిక కౌన్సిలర్ ఎండి హన్ను భాయ్,కో–ఆప్షన్ మెంబర్ ఎండి బాబా షరీఫ్ ల ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ..ఈ స్మార్ట్ కార్డుల ద్వారా ప్రజలకు ప్రభుత్వ రేషన్ సేవలు మరింత సులభంగా,పారదర్శకంగా అందుబాటులోకి వస్తాయని,ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి అందించడమే లక్ష్యమని తెలిపారు.స్మార్ట్ రేషన్ కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో 20వ వార్డు అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్,కాంగ్రెస్ పార్టీ కమిటీ వైస్ చైర్మన్ యండి వహీద్,శాదిఖానా మాజీ చైర్మన్ యండి ఎజాజ్ పాషా,యండి ఇబ్రహీం,తదితర ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు,వార్డు పెద్దలు మరియు మహిళా లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ 17వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**ప్రజా సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు**



**చౌటుప్పల్, అక్టోబర్ 15 ( తొలివార్త ):** చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని 17వ వార్డులో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు,కో–ఆప్షన్ మెంబర్ పస్తం గంగారాములు ల చేతుల మీదుగా అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ఉమామహేశ్వరి సాయిలు మాట్లాడుతూ...మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి.రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలే కాకుండా త్వరలోనే ఇందిరమ్మ బీమా పథకాన్ని ప్రవేశపెడుతున్నది.దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి.భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రేషన్ కార్డుదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తోంది.కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుంది.ఇంకా కార్డులు తీసుకోని వారు మీ–సేవ ద్వారా అప్లై చేసుకుని కొత్త రేషన్ కార్డులు పొందాలని సూచించారు.అదేవిదంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ల సహకారంతో 17వ వార్డును ప్రజలందరి సహకారంతో అంచలంచెలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు గుజ్జుల సురేందర్ రెడ్డి,జవహర్ బాల్ మంచ్ రాష్ట్ర కో–ఆర్డినేటర్ పెద్దగోని రమేష్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాదాని గోపాల్,కామిశెటి భాస్కర్,ఐఎన్టియుసి మున్సిపల్ అధ్యక్షులు ముత్యాల గణేష్ కుమార్,ఓర్సు రాజు,వీరమల్ల సత్తయ్య,బొజ్జ రాజు,రెవెన్యూ జీపీవో నాగభూషణం,ధనలక్ష్మి,యర్రబోత్ దయాకర్ రెడ్డి,కళ్లెం సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై ఆన్‌లైన్ మోసాలపై

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్సై బి. శాంతి**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 15 ( తొలివార్త ):** అశ్వాపురం మండలంలో ఆన్‌లైన్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అశ్వాపురం ఎస్సై బి. శాంతి సూచించారు. సీఐ సిహెచ్ ఎల్లయ్య ఆదేశాల మేరకు గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్ వద్ద సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ నేరాల పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, సందేశాలు, అనుమానాస్పద లింకుల పట్ల అప్రమత్తంగా,వ్యవహరించాలని,సూచించారు. బ్యాంకు ఖాతా వివరాలు, ఓటీపీ, ఏటీఎం పిన్ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. సైబర్, నేరగాళ్ల,మాయమాటలకు, మోసపోకుండా ప్రతి ఒక్కరూ,జాగ్రత్తలు,పాటించాలని సూచించారు. ఎవరైనా సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయాలని ఎస్సై బి. శాంతి ప్రజలకు సూచించారు. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండటం ద్వారా ఆర్థిక నష్టాలను నివారించవచ్చని తెలిపారు.

# స్మార్ట్ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లతో పేదలకు భరోసా

**అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు**

**అందించడమే లక్ష్యం ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**







**బీబీనగర్, అక్టోబర్ 15 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పట్టణం పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని భువనగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు స్మార్ట్ రేషన్ కార్డులు అందించడంతో పాటు, సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా గృహ వసతి కల్పిస్తూ ప్రభుత్వం భరోసా కల్పిస్తోందని పేర్కొన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ పట్టణంలోని ఫేమస్ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీబీనగర్ పట్టణం, మండల పరిధిలోని అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను, ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్‌ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు, ప్రభుత్వం అందించే వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందేందుకు మరింత సౌలభ్యం కలుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డుల ద్వారా అందాల్సిన ప్రయోజనాలు సక్రమంగా చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. పేద ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలను అమలు చేస్తూ, వారికి అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని వివరించారు. అదేవిధంగా, సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ అందించడం ద్వారా ఇళ్ల నిర్మాణానికి మార్గం సుగమమవుతుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పేదల సంక్షేమం, వారి ఆర్థిక స్థితిగతుల మెరుగుదల, మెరుగైన జీవనానికి అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పొట్టోళ్ల శ్యామ్ గౌడ్, స్థానిక సర్పంచ్ పంజాల శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు రాఘవేందర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సురకంటి సత్తిరెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు, గోలి పింగల్ రెడ్డి, గడ్డం బాల్ రెడ్డి, ఆగమయ్య గౌడ్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వాకిటి చంద్రశేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, పీఏసీఎస్ డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ పురపాలక సంఘంలో వైభవంగా బతుకమ్మ సంబరాలు

**చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ సారథ్యంలో ఘనంగా వేడుకలు**







**చౌటుప్పల్, అక్టోబర్ 15 ( తొలివార్త ):** చౌటుప్పల్ పురపాలక సంఘం ఆధ్వర్యంలో బుధవారం రాత్రి చిన్న కొండూరు రోడ్డులోని గాంధీ పార్క్ ఆవరణలో తెలంగాణ సంస్కృతి,సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ సారథ్యంలో నిర్వహించిన ఈ వేడుకల్లో పట్టణంలోని మహిళలు,ప్రజాప్రతినిధులు,అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.పట్టణంలోని వివిధ వార్డుల నుంచి కౌన్సిలర్లు,మహిళలు బతుకమ్మలను తీసుకురాగా,రామాలయం నుంచి గాంధీ పార్క్ వరకు బతుకమ్మలతో శోభాయాత్ర నిర్వహించారు.అనంతరం గాంధీ పార్క్ లో మహిళలందరూ ఒకచోట చేరి సంప్రదాయబద్ధంగా బతుకమ్మలను పేర్చి,ఆటపాటలతో సందడిగా సంబరాలు జరుపుకున్నారు.తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా వేడుకలు అంగరంగ వైభవంగా సాగాయి.

**పట్టణ ప్రజలకు చైర్ పర్సన్ బతుకమ్మ శుభాకాంక్షలు**

ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ ఆడపడుచుల ఆత్మగౌరవానికి,ప్రకృతి ఆరాధనకు, ఐకమత్యానికి ప్రతీక అని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సందర్భంగా పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.చౌటుప్పల్ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తూ,పరిశుభ్రత,పచ్చదనం,మౌలిక సదుపాయాల కల్పనలో ఆదర్శ పురపాలక సంఘంగా తీర్చిదిద్దుతామని, ఇందుకు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో ముందుకు సాగుతామని తెలిపారు.

**20వ వార్డు కౌన్సిలర్ హన్ను బాయ్ ఆధ్వర్యంలో**

మున్సిపల్ పరిధిలోని 20వ వార్డు కౌన్సిలర్ ఎండి హన్ను బాయ్ ఆధ్వర్యంలో బంగారుగడ్డ మహిళలు భారీ బతుకమ్మలను తయారుచేసి ఊరేగింపుగా స్థానిక గాంధీ పార్క్ ఆవరణలోకి చేరుకొని బతుకమ్మ ఆట పాటలతో సందడి చేశారు.

**పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు**

ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎన్.వెంకటేశ్వర నాయక్,మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కుమార్ తో పాటు కౌన్సిలర్లు కొసనం రాకేష్ రెడ్డి,పోలేపల్లి లక్ష్మి ముత్తయ్య,పల్లె లావణ్య సురేందర్ రెడ్డి,ఉదరి యాదయ్య,కొయ్యడ శేఖర్ గౌడ్,ఆలె శ్రీలత చిరంజీవి,కాసర్ల మంజుల శ్రీనివాస్ రెడ్డి,బద్రి గాలయ్య,దేప రమ్య రాజు,పాక చిరంజీవి,బత్తుల వాణి విప్లవ కుమార్,ఉడుగు జ్యోతి రమేష్,గడ్డం ఇందిరా రాజరత్నం,బత్తుల జయమ్మ దాసు,చింతల ఉమామహేశ్వరి సాయిలు,బుడ్డ సురేష్,పిల్లలమర్రి మధుసూదన్, ఎం.డి హన్ను బాయ్,కో–ఆప్షన్ సభ్యులు ఎం.డి బాబా షరీఫ్,పస్తం గంగారాములు,సందగళ్ల విజయ సతీష్,షేక్ నబీబి జానీ బాబా మరియు మున్సిపల్ మేనేజర్ శ్రీధర్ రెడ్డి,ఆర్ఓ అంజయ్య,శానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్,పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్,కార్యాలయ సిబ్బంది,అకౌంటెంట్ వరలక్ష్మి,సీనియర్ అసిస్టెంట్ దీప,వార్డు అధికారులు వినీల,కళ్యాణి, ప్రవళిక,సునీత, మున్సిపల్ ఇంజనీరింగ్ సిబ్బంది,పారిశుధ్య సిబ్బంది,మహిళా సంఘాల ఆర్పీలు,ఎస్.హెచ్.జి నాయకులు,పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపాలిటీ16,17,20వార్డుల్లో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు**

**17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు**

**20వ వార్డు కౌన్సిలర్ ఎం.డి హన్నుబాయ్ ఆధ్వర్యంలో పంపిణీ**





**చౌటుప్పల్, అక్టోబర్ 15 ( తొలివార్త ):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం గురువారం చౌటుప్పల్ పురపాలక సంఘం పరిధిలోని 16,17,20 వ వార్డుల్లో వేర్వేరుగా ఘనంగా నిర్వహించారు. 16వ వార్డు కౌన్సిలర్ బత్తుల జయమ్మ దాసు,17వ వార్డు కౌన్సిలర్ చింతల ఉమామహేశ్వరి సాయిలు,20వ వార్డు కౌన్సిలర్ ఎం.డి హన్నుబాయ్ ల ఆధ్వర్యంలో అర్హులైన లబ్ధిదారులకు నూతన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందని,ఈ కార్డుల ద్వారా రేషన్ సేవలు మరింత పారదర్శకంగా,సులభంగా అందుతాయని తెలిపారు.భారతదేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో ప్రతి కార్డుదారునికి సన్న బియ్యం అందజేస్తున్న ఘనత రాష్ట్ర ప్రభుత్వానిదని పేర్కొన్నారు.కొత్త రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని,అర్హులైన వారు మీ–సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,చౌటుప్పల్ మున్సిపల్ చైర్ పర్సన్ మొగుదాల పావని రమేష్ గౌడ్ ల సహకారంతో వార్డులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమాల్లో కో–ఆప్షన్ సభ్యులు,ఎండి బాబా షరీఫ్,పస్తం గంగా రాములు,20వ వార్డు అధ్యక్షులు ఉడుగు వెంకటేశం గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ పెద్దలు,మహిళా లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అధికారులకు తెలిసే జరుగుతుందా

# అక్రమంగా బౌల అంతస్తులు కట్టడాలు

**ప్రజలలో వెలువెత్తుతున్న ఆరోపణలు**



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 15 ( తొలివార్త ):** భద్రాచలం పట్టణంలో ముఖ్యంగా కూనవరం రోడ్డులోని సీఆర్పీఎఫ్ క్యాంపు సమీపంలో,నిబంధనలకు విరుద్ధంగా భారీ బహుళ అంతస్తుల నిర్మాణాలు వెలుస్తున్నాయి.ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన చట్టాలను పూర్తిగా ఉల్లంఘిస్తూ,వాటికి తూట్లు పొడుస్తున్న ఈ వైనం తీవ్ర ఆందోళన గురి చేస్తోంది.అసలు ఏజెన్సీ ఏరియాలో మనం నిత్యం మాట్లాడుకునే చట్టాలకు, నిబంధనలకు విలువ ఎక్కడ ఉంది, అని భద్రాచలం పట్టణ ప్రజలలో వెలువెత్తుతున్న ఆరోపణలు, అనే ప్రశ్న ఇప్పుడు మరింత బలంగా వినిపిస్తోంది.ఒకవైపు, ఆదివాసీ సంఘాలు అన్ని సంప్రదాయ హక్కులను, చట్టాలను పరిరక్షించమని ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటే, మరోవైపు కొందరు స్వార్థపరులు ఈ చట్టాలను నిర్వీర్యం చేయడానికి కంకణం కట్టుకున్నట్లుగా కనిపిస్తున్నారు.గ్రామ పంచాయతీ కార్యాలయం అధికారులు ఏ ప్రాతిపదికన, ఎలాంటి అనుమతులు కల్పిస్తున్నారో అంతుపట్టడం లేదు. పట్టణంలో పారదర్శకత పూర్తిగా కొరవడిందనేది స్పష్టంగా అర్థమవుతోంది. ఈ అక్రమ నిర్మాణాలకు సంబంధించిన అనుమతుల ప్రక్రియపై తీవ్రమైన అనుమానాలు, వ్యక్తమవుతున్నాయి .డబ్బుకు దాసోహం అనే నానుడికి ఈ వ్యవహారం నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది.కొందరు ధనవంతులు, రాజకీయ స్వార్థ రాజకీయశీ చేస్తున్నారు.

## గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ సోషల్ వర్కర్ లతీఫ్.



**వైరా అక్టోబర్ 15 ( తొలివార్త ):** సిరిపురం కేజీ గ్రామంలో సోషల్ వర్కర్ లతీఫ్ ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు ఉచిత ఆటో సర్వీస్ నిర్వహిస్తున్నారు. సిరిపురం కేజీ గ్రామానికి చెందిన తడికమల్ల వర్షిత అనే గర్భిణీ స్త్రీని టెస్టుల నిమిత్తం వైరా సోమవారం గవర్నమెంట్ ఆసుపత్రికి తీసుకువెళ్లి టెస్టులు అనంతరం గర్భిణి స్త్రీని మరల వారి ఇంటి వద్ద దింపడం జరిగింది అదేవిధంగా విప్పలమడక గ్రామానికి చెందిన అక్కి శెట్టి ఉమా గర్భిణీ స్త్రీని వైరా ప్రవేట్ ఆసుపత్రికి టెస్టుల నిమిత్తం తీసుకువెళ్లి మరలా వారి ఇంటి వద్ద దింపడం జరిగింది. ఈ సందర్భంగా సోషల్ వర్కర్ల లతీఫ్ మాట్లాడుతూ సమాజంలో సమాజానికి తన వంతుగా ఎంతో కొంత సహాయ సహకారాలు అందించాలని సంకల్పంతో పేద బడుగు బలహీన వర్గాల వారి కోసం ఈ యొక్క కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. సోషల్ వర్కర్ లతీఫ్ ఫోన్ నెంబర్ 9603747878 కి ఫోన్ చేయగలరని కోరారు.

## ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**భద్రాద్రి జిల్లా అక్టోబర్ 15 ( తొలివార్త ):** అశ్వాపురం మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు బతుకమ్మ సంబరాలు ప్రభుత్వ వైద్యురాలు రామలక్ష్మి ఏఎన్ఎం ఆశా వర్కర్లు, ఘనంగా నిర్వహించడం జరిగింది. అశ్వాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తెలంగాణ సాంస్కృతిక సంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ సంబరాలు ను డాక్టర్ రామలక్ష్మి ఏఎన్ఎం ఆశా, వర్క్ లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రం సిబ్బంది మరియు గ్రామీణ ప్రాంత మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ నృత్యాలు సంబరాలు జరుపుకున్నారు డాక్టర్ రామలక్ష్మి మాట్లాడుతూ మహిళల ఆరోగ్యమే కుటుంబ ఆరోగ్యమని సంప్రదాయ సంస్కృతిని కాపాడుకోవాలని అన్నారు ఏఎన్ఎం ఆశాలు మాట్లాడుతూ సమాజంలో మహిళల పాత్ర ఎంత ముఖ్యమని బతుకమ్మ పండుగ మన సాంస్కృతి మన గౌరవం అని తెలిపారు కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది ఆశ కార్యకర్తలు గ్రామ పెద్దలు స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## దేవలమ్మ నాగారంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

**సర్పంచ్ సురుగు గౌరీ శ్రీనివాస్ గౌడ్**



**చౌటుప్పల్, అక్టోబర్ 15 ( తొలివార్త ):** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్మార్ట్ రేషన్ కార్డులను మండలంలోని దేవలమ్మ నాగారం గ్రామంలో సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ చేతులమీదుగా గురువారం ప్రారంభించారు.రేషన్ కార్డు దారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గౌరీ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ స్మార్ట్ స్టేషన్ కార్డులను ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు బొమ్మ మైసయ్య, పిఏసిఎస్ డైరెక్టర్ సుగుణమ్మ, వార్డు సభ్యులు ఊదరి రమేష్,దోనూరు కిరణ్ రెడ్డి,బొమ్మ శ్వేత,పాక రాము,జిపివో నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

తొలివార్త
RNI : TGTEL/25/A0357
తెలుగు దిన పత్రిక
శుక్రవారం 16 - 10 - 2026

# బండారి లేఔట్ డివిజన్ రాజీవ్ గృహకల్ప వద్ద డా. ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ



**కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, అక్టోబర్ 15 ( తొలివార్త ):ప్రతి నిధి.** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం: బండారి లేఔట్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప వద్ద భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న, మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా హాజరైన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి డా. ఏపీజే అబ్దుల్ కలాం విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలాం దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. ఆయన జీవితం, ఆశయాలు యువతకు ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి, బండారి లేఔట్ డివిజన్ అధ్యక్షులు వాసు వరగాని, ప్రగతి నగర్ డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతిరెడ్డి), మాజీ కార్పొరేటర్ చిట్ల దివాకర్, కె. అమృతయ్య, కమిటీ నిర్వాహకులు మొయినుద్దీన్, రఫత్, రామచంద్ర నాయక్, సరిత లక్ష్మణ్, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్లా, నయాబ్, బాలరాజు, ప్రసాద్ గౌడ్, వెంకటేశ్వర్ గౌడ్, శ్యామ్ గౌడ్, బాలయ్య తదితరులు పాల్గొన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భవాని యూత్ ఆధ్వర్యంలో జానపద జాతర

**కళాకారులను కాపాడే ప్రత్నమే జానపద జాతర**

**నంది అవార్డు గ్రహీత లక్ష్మణ్ సాయి**

**ముఖ్య అతిథులుగా తక్దిర్ మూవీ టీమ్**







**చౌటుప్పల్, అక్టోబర్ 15 ( తొలివార్త ):** కళాకారులను కాపాడే ప్రయత్నమే జానపద జాతర కార్యక్రమం అని నంది అవార్డు గ్రహీత,సంగీత దర్శకుడు లక్ష్మణ్ సాయి అన్నారు.బుధవారం రాత్రి భవాని యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన "జానపద జాతర"కార్యక్రమానికి తక్దిర్ మూవీ టీమ్ విచ్చేసి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంది అవార్డు గ్రహీత సంగీత దర్శకుడు లక్ష్మణ్ సాయి,హీరోయిన్ జునైరా డైరెక్టర్,దీక్షిత్ జూకంటి,ప్రొడక్షన్ ఎగ్జిక్యూటివ్ సహదేవ్ ముదిరాజ్,కో-ఆర్డినేటర్ మురళి రెడ్డి,యాక్టర్ నజీరా స్పెషల్ ఆర్టిస్ట్ నాగరాజు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,కళాకారులను కాపాడుతున్న భవాని యూత్ సభ్యులు ప్రతి ఒక్కరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. జానపద కళలను, కళాకారులను ప్రోత్సహించడం నేటి అవసరం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భవాని యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు వరగంటి రాజేందర్ గౌడ్,గౌరవ అధ్యక్షుడు గోపగొని లక్ష్మణ్ గౌడ్,కన్వీనర్ బొబ్బిళ్ల సుభాష్ కుమార్,అధ్యక్షుడు వరగంటి మహేందర్ గౌడ్,మారుపాక శ్రీశైలం గౌడ్,వరగంటి అమరేందర్ గౌడ్,కాసాని సాయి కుమార్ గౌడ్,అవిరేణి ప్రభాస్ రాజ్,దండేపల్లి శివ,బొబ్బిళ్ల ఉత్తేజ్,వరగంటి వరుణ్ కుమార్ గౌడ్,దండేపల్లి శంకర్,వినయ్,ఉడుగు గౌతమ్ గౌడ్,ఏర్పాలి అభిరామ్ గౌడ్,బిజిలి బబ్లు,మారుపాక రామ్ చరణ్ గౌడ్,వినీత్,బిజిలి శివ తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ప్రభుత్వ విప్



**తుర్కపల్లి, అక్టోబర్ 15 ( తొలివార్త ):** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామం నుండి గొల్లగూడెం గ్రామం వరకు నిర్మిస్తున్న బీటీ రోడ్డు పనులను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రారంభించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు నిర్మాణం పూర్తయితే ములకలపల్లి, గొల్లగూడెం గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయని అన్నారు గ్రామీణ ప్రాంతాల్లో రవాణా సౌకర్యమును మెరుగుపరచడం ద్వారా ప్రజలకు ప్రయాణ ఇబ్బందులు తగ్గడంతోపాటు రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను తరలించేందుకు విద్యార్థులకు, ఉద్యోగులు, నిత్యం రాకపోకలు సాగించేందుకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి రహదారులు ఎంతో కీలకమని ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా చేపట్టి నిర్ణీత సమయంలో పూర్తి చేసేలా సంబంధిత అధికారులు చర్య తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు బులి వీరన్న నాయక్, మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి ,ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధనావత్ శంకర్ నాయక్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, బాల మల్లు యాదవ్, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# జాతీయ మహిళా రైతుల దినోత్సవ వేడుకలు




**తుర్కపల్లి అక్టోబర్ 15 ( తొలివార్త ):** మహిళ రైతుల గుర్తింపు బలోపేతం అయితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత సమగ్రంగా సమానంగా సుస్థిరంగా అభివృద్ధి చెందుతుందని హైదరాబాద్కు చెందిన భూమిక వ్యవస్థాపకులు సత్యవతి అన్నారు. గురువారం తుర్కపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో పిలుపు సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ మహిళా రైతుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా మహిళా కిసాన్ అధికార మంచ్ ప్రతినిధులు రుక్మిణి ,ఇందిరా లు మాట్లాడుతూ మహిళలను కేవలం వ్యవసాయ కార్మికులుగా కాకుండా ఉత్పత్తి ప్రక్రియలో కీలక నిర్ణయాలు తీసుకునే రైతులుగా గుర్తించడం అత్యవసరమని ,దీనికోసం మన తెలంగాణలో ఒక చట్టం రావాల్సి ఉందని అన్నారు ఈ చట్టంలో మహిళ రైతులకు అవసరమైన డిమాండ్లను పొందుపరచుటకు ఆలోచించాలని వక్తలు సూచించారు. ఈ సదస్సులో 10 గ్రామాల నుండి 120 మంది మహిళ రైతులు, పదిమంది మగ రైతులతో పాటు రైతు నేస్తం ,స్వర భారతి, ఒంటరి మహిళ సమైక్యల బోర్డు సభ్యులు సిబ్బంది, పిలుపు సిబ్బంది, ఫాతిమా, కృష్ణ, పిలుపు వ్యవస్థాపకులు జనార్దన్ పాల్గొన్నారు

# తుమ్మలచెరువు మారెళ్ళపాడు ద్వారా ఏజెన్సీ ప్రాంతాలకు సాగునీరు అందించాలని

**మాజీ ఎంపీటీసీ బొర్రా శ్రీనుబాబు డిమాండ్**



**అశ్వాపురం, అక్టోబర్ 15 ( తొలివార్త ):** ఆదివాసీల అభ్యున్నతికి కృషి చేసిన రేగా కాంతారావుపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని తుమ్మలచెరువు మాజీ ఎంపీటీసీ బొర్రా శ్రీనుబాబు,వ్యాఖ్యానించారు.కోట్లాది రూపాయల నిధులు తీసుకొచ్చి గిరిజన గూడేల్లో వంతెనలు నిర్మించి,పోడు భూములకు,పట్టాలు, ఇప్పించి, రైతుబంధు--రైతుబీమా సౌకర్యాలు అందేలా కృషి చేసిన నాయకుడి సేవలను విమర్శించే ముందు కాంగ్రెస్ నాయకులు తమ పాలనలో గిరిజనులకు ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. తుమ్మలచెరువు గ్రామ పంచాయతీ లో లోతువాగు,గొందిగూడెం గ్రామ పంచాయతీ లో ఇసుకవాగు పై కోట్ల రూపాయలు మంజూరు చేపించి వంతెనల నిర్మాణంతో గిరిజన ప్రజల రాకపోకల కష్టాలను తీర్చేందుకు రేగా కాంతారావు కృషి చేశారని శ్రీనుబాబు గుర్తుచేశారు. ఆదివాసీల పోడు భూములకు పట్టాలు ఇప్పించి,రైతులకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు మంజూరు చేసిన మారెళ్ళపాడు ఎత్తి పోతల పథకం ద్వారా, తుమ్మలచెరువు వెంకటాపురం, మావుళ్ళవాయి గొందిగూడెం గొందిగూడెం కొత్తూరు ఎలకలగూడెం, గ్రామాలకు, వ్యవసాయ సాగు,ఏజెన్సీ ప్రాంత గిరిజనుల భూములకు గోదావరి, జలాలు, అందించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. మూడేళ్లు కావస్తున్నా పోడు పట్టాల హామీ ఏమైందని గత ప్రభుత్వంలో సాంకేతిక లోపాలతో ఆగిపోయిన కొంతమంది గిరిజన కుటుంబాలకు పోడు భూముల పట్టాలు ఇప్పిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పటివరకు ఆ హామీని ఎందుకు నెరవేర్చలేదని అన్నారు గిరిజనుల సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన నాయకులు,నేటికీ వారి నిరీక్షణకు ముగింపు పలకలేకపోతున్నారని విమర్శించారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వెంటనే స్పందించి అర్హులైన గిరిజనులకు పోడు పట్టాలు అందించాలని డిమాండ్ ఆయన చేశారు.మామిళ్ళవాయి గ్రామానికి బీటీ రోడ్డు పనులు మంజూరైనప్పటికీ పనులు ఎందుకు ప్రారంభించడం లేదని శ్రీనుబాబు,పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మడకం శరత్, సోయం రాంబాబు,కల్లూరి వీరస్వామి,తాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.సివరేజ్ బోర్డ్ మల్కాజిగిరి ఈడి పంకజ ని కలిసిన ఎల్బీనగర్ ఎం.ఎల్.ఎ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

**ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వివిధ కాలనీలలో**

**పెండింగ్‌లో ఉన్న UGD (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు**

**పరిపాలనా అనుమతులు,నిధుల మంజూరు**



**ఎల్.బి.నగర్ అక్టోబర్ 15 ( తొలివార్త ):** హెచ్.ఎం.డబ్ల్యు.ఎస్.సివరేజ్ బోర్డ్ మల్కాజిగిరి ఈడి శ్రీమతి.పంకజ ని ఎల్బీనగర్ నియోజకవర్గంలోని వివిధ కాలనీలలో పెండింగ్‌లో ఉన్న UGD (అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ) పనులకు పరిపాలనా అనుమతులు,నిధుల మంజూరు కోరుతూ వారిని కలవడం జరిగింది.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి నియోజకవర్గ పరిధిలోని పలు కాలనీల యందు నూతన మరియు పెండింగ్ డ్రైనేజ్ పనులు మంజూరు చేయాలని కోరారు.దాన్లో భాగంగా బైరమల్ గూడా లోని గోకుల్ ఎంక్లేవ్,హయత్ నగర్ డివిజన్ పరిధిలోని సిరిహిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్,శ్రీ గాయత్రి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,దత్తాత్రేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,కుంట్లూర్ రోడ్డు లోని బెల్లయాదవ్ నగర్ కాలనీ,బాగ్ హయత్ నగర్ లోని సాయిరాం నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,శ్రీ వినాయక నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,శ్రీ వెంకటేశ్వర నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,హస్తినాపురం డివిజన్ పరిధిలోని డైమండ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,సుల్తాన్ వాల్వ వీకర్ సెక్షన్ వెల్ఫేర్ అసోసియేషన్,శ్రీ వెంకటేశ్వర కాలనీ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,వెంకటేశ్వర కాలనీ పేస్ 2,హస్తినాపురం రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,ఖాద్రి కాలనీ,మన్సురాబాద్ డివిజన్ పరిధిలోని సి.ఎస్.ఆర్.కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,సి.ఆర్.ఎన్క్లేవ్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్,జడ్జెస్ కాలనీ ఫేస్. 1,శ్రీరామ్ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,బి.ఎన్.రెడ్డి.నగర్ డివిజన్ పరిధిలోని బి.యన్.రెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,శ్రీపురం డెవలప్మెంట్ అసోసియేషన్, చైతన్యపురి డివిజన్ పరిధిలోని శ్రీ లక్ష్మీనరసింహ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్, వనస్థలిపురం డివిజన్ పరిధిలోని శారద నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,కొత్తపేట్ డివిజన్ పరిధిలోని గణేష్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్,సత్య నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్,రాజీవ్ గాంధీ కాలనీ,నాగోల్ డివిజన్ పరిధిలోని ఆప్కో కాలనీ రెసిడెన్సి వెల్ఫేర్ అసోసియేషన్,గడ్డిఅన్నారం డివిజన్ పరిధిలోని తిరుమల నగర్ కాలనీ నందు డ్రైనేజీ పనులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం పంకజ గారు మాట్లాడుతూ సుధీర్ రెడ్డి గారు ఇచ్చిన నివేదిక ప్రకారం కొన్ని పనులు ఇప్పటికే మంజూరు చేయడం జరిగిందని,అలాగే ప్రధాన సమస్యలు ఉన్న కాలనీల నందు డ్రైనేజ్ పనులు పూర్తిచేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు.అలాగే పెండింగ్లో ఉన్న మిగతా పనులు కూడా సకాలంలో పూర్తి చేశామని వారు హామీ ఇచ్చారు.

# పేదల సంక్షేమానికి పెద్దపీట.. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల అందజేత

**68 మంది లబ్ధిదారులకు రూ.68.07 లక్షల**

**కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ**





**వలిగొండ, అక్టోబర్ 15 ( తొలివార్త ):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలుస్తూ, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని దేవీశ్రీ గార్డెన్స్‌లో గురువారం నిర్వహించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రొసీడింగ్స్ అందజేత, కళ్యాణలక్ష్మి--షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ద్వారా అందుతున్న ప్రయోజనాలను ఎమ్మెల్యే వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో పేద కుటుంబాలకు ఆహార భద్రత కల్పించడంతో పాటు, ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను సులభంగా పొందేందుకు అవకాశం కలుగుతుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

**ఆడపిల్లల వివాహాలకు ఆర్థిక భరోసా**

ఆర్థిక ఇబ్బందుల కారణంగా పేద కుటుంబాలు తమ ఆడపిల్లల వివాహాలను నిర్వహించడంలో ఇబ్బందులు ఎదుర్కోకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వం కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ పథకాల ద్వారా అర్హులైన కుటుంబాలకు ఆర్థికంగా ఊరట లభిస్తుందని పేర్కొన్నారు.కార్యక్రమంలో భాగంగా కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకు అర్హత సాధించిన 68 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.68,07,888 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ప్రభుత్వ సహాయాన్ని సద్వినియోగం చేసుకొని కుటుంబాల అభివృద్ధికి కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు.



**ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల సాకారం**

పేదలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా లబ్ధిదారులకు మంజూరు ప్రొసీడింగ్స్ అందజేశారు. అర్హులైన పేదలకు ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వ సహాయం అందించడం ద్వారా వారికి సొంత నివాసం కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా, స్మార్ట్ రేషన్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాల అమలుతో అర్హులైన కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ గరిసె రవి, వలిగొండ సర్పంచ్ కుంభం వెంకట పాపిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని సహాదేవ్ గౌడ్, రెడ్ల రేపాక సర్పంచ్ దేశబోయిన భాల స్వామి యాదవ్ మాజీ సర్పంచ్ మాధ లావణ్య శంకర్ గౌడ్ పీఏసీఎస్ వైస్ చైర్మన్, డైరెక్టర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరం.

**ఈనెల 17న నిర్వహణ మహిళలు పురుషులకు వైద్య పరీక్షలు.**

**ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి కట్ట కృష్ణార్జునరావు.**



**వైరా అక్టోబర్ 15 ( తొలివార్త ):** క్యాన్సర్ను ప్రాథమిక దశలోనే గుర్తించి బాధితులకు సకాలంలో వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో వైరాలో ఉచిత క్యాన్సర్ నిర్ధారణ శిబిరాన్ని నిర్వహించనున్నారు. కమ్మ జనసేన సమితి అధ్యక్షులు కట్ట కృష్ణార్జున రావు తెలిపారు. గురువారం కమ్మవారి కళ్యాణమండపం నందు కమ్మ జనసేవ సమితి నిర్వహణతో కలిసి కట్టా కృష్ణ అర్జునరావు మాట్లాడుతూ కమ్మ జనసేవ సమితి వైరా కాకతీయ యూనివర్సిటీ ఫౌండేషన్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నారు. ఈనెల 17వ తేదీన శనివారం ఉదయం 8 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు వైరాలోని కమ్మవారి కల్యాణ మండపంలో శిబిరం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు కరపత్రం ద్వారా వెల్లడించారు. ఈసీ పేరులో మహిళలు పురుషులకు క్యాన్సర్ నిర్ధారణకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించనున్నారు. సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహిస్తారు. క్యాన్సర్ లక్షణాలను నిర్లక్ష్యం చేయకుండా వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించడం ద్వారా చికిత్స మరింత సమర్థవంతంగా అందించే అవకాశం ఉంటుందని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. శరీరంలో అసాధారణ మార్పులు కనిపించినప్పుడు వైద్యులను సంప్రదించాలని అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని అవగాహన కల్పిస్తామని అన్నారు. క్యాన్సర్ పై అవగాహన పెంపొందించుకోవటంతో పాటు వ్యాధి నిర్ధారణ పరీక్షలను ప్రజలకు అందుబాటులోనికి తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైరా పరిసర ప్రాంతాల ప్రజలు ముఖ్యంగా వైద్య పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం ఉందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శిబిరానికి సంబంధించిన పూర్తి వివరాల కోసం కరపత్రంలో పేర్కొన్న ఫోన్ నెంబర్లు సంప్రదించవచ్చు అని అన్నారు. సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు 9492093279, 9666882614. ఈ కార్యక్రమంలో చింత నిప్పు రాంబాబు మేదరమెట్ల శ్రీనివాసరావు చావా శ్రీనివాసరావు సూర్యదేవర శ్రీధర్ వాసిరెడ్డి రమేష్ ఏనుగు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

# మాజీ రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళులు

**భారతదేశ అభివృద్ధికి,యువతలో స్ఫూర్తిని నింపడానికి**

**విశేష కృషి చేసిన మహనీయుడు అబ్దుల్ కలాం**

**బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్**



**హైదరాబాద్ అక్టోబర్ 15 ( తొలివార్త ):** అణు శాస్త్ర రంగాల్లో విశేష కృషి చేసిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం 95వ జయంతి సందర్భంగా అమరవీరుల స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాల వేసి బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాజుల లింగం గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారతదేశం ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందేందుకు ఆయన చేసిన కృషి అపారమని కొనియాడారు. భారత రాష్ట్రపతిగా దేశ ప్రజలకు సేవలందించడంతో పాటు, విద్యార్థులు, యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపి, ఉన్నత లక్ష్యాలను సాధించే దిశగా వారిని ప్రోత్సహించారని తెలిపారు. "కలలు కనండి.. ఆ కలలను సాకారం చేసుకునేందుకు నిరంతరం కృషి చేయండి" అనే ఆయన సందేశం నేటి యువతకు మార్గదర్శకమని అన్నారు. నిరాడంబర జీవితం, దేశభక్తి, అంకితభావం, విజ్ఞానంపై ఆయనకున్న నిబద్ధత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అబ్దుల్ కలాం ఆశయాలను కొనసాగిస్తూ యువత విద్య, విజ్ఞాన రంగాల్లో రాణించి దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని జాజుల లింగం గౌడ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు ముదిరాజ్ యర్రబెల్లి దుర్గయ్య రజక నక్క నాగరాజు ముదిరాజ్ యర్రబెల్లి నాగరాజు బంటు జస్వంత్ రవి సైదా నాయక్ నాగరాజ్ కోటి లవన్ బాలరాజ్ జశ్వంత్ శ్రీలత నందిని భార్గవి సునీత రజిత నాగలక్ష్మి విజయలక్ష్మి రాంబాబు యాదవ్ శ్రీనివాస్ వంశీ రమేష్ అశోక్ శ్యామ్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణలో పలు జిల్లాలకు భారీ వర్షసూచన ఎల్లో హెచ్చరికలు జారీ

రాష్ట్రంలోని పలు జిల్లాలో నేటి నుంచి రెండు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. దీంతో ఆయా జిల్లాలకు ఎల్లో అలర్ట్ చేసింది.తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 15 నుంచి 18వ తేదీ మధ్య పలు జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వర్షాలతో పాటు ఉరుములు, మెరుపులతో గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీచే అవకాశం ఉన్నట్లు పేర్కొంది. దీనిని దృష్టిలో పెట్టుకొని పలు జిల్లాలకు 'ఎల్లో' అలర్ట్ జారీ చేసింది. నైరుతి రుతుపవనాల నిష్క్రమణ రేఖ ప్రస్తుతం తెలంగాణలోని ఖమ్మం జిల్లా మీదుగా వెళ్తోంది. ఈశాన్య రుతుపవనాల రాకకు అనుకూల పరిస్థితులు ఏర్పడ్డాయని వాతావరణ శాఖ పేర్కొంది.



### ఈ జిల్లాల్లో వర్షసూచన

భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాలో వర్షాలు పడే అవకాశాలున్నాయి. మరోవైపు రాష్ట్రంలో తీవ్రమైన వేడి కారణంగా ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. బుధవారం 32 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదు కావాల్సి ఉంది, కానీ 37.9 డిగ్రీలకు చేరుకుంది. అంటే సాధారణం కంటే 5.9 డిగ్రీలు అధికం. ఖమ్మంలో 35.4 డిగ్రీలు, హైదరాబాద్‌లో 33.9 డిగ్రీల ఉష్ణోగ్రత రికార్డయింది.

### ఎల్‌నినోని ఎదుర్కొనేలా మంత్రులతో సీఎం సమావేశం

సీఎం రేవంత్ రెడ్డి ఇవాళ మంత్రులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించనున్నారు. ఎల్‌నినో పరిస్థితుల్ని ఎలా ఎదుర్కోవాలనే అంశంపై చర్చించి, కీలక నిర్ణయాలు తీసుకొనే అవకాశం ఉంది. సుమారు 235 మండలాల్లో కరవు పరిస్థితులు నెలకొన్నాయని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. వచ్చే ఏడాది జూన్, జులై వరకు పరిస్థితులు మరింత తీవ్రమయ్యే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకుగాను ప్రభుత్వం యుద్ధప్రాతిపదికన చేపట్టాల్సిన చర్యలపై ఇవాళ్టి సమావేశంలో చర్చించనున్నారు. కరవు మండలాలను ప్రకటించి, తక్షణ ఆర్థిక సాయం చేసేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. మంత్రులు సహా అన్ని పార్టీల ప్రతినిధులతో దిల్లీ వెళ్లి కేంద్రాన్ని విజ్ఞప్తి చేయాలని ఆలోచన చేస్తున్నారు. త్వరలో అఖిలపక్ష సమావేశం కూడా నిర్వహించాలని యోచిస్తోంది.

# ఓటరు జాబితా నుంచి పోలింగ్ కేంద్రం వరకు అన్ని వివరాలు ఆన్‌లైన్‌లోనే

స్థానిక సంస్థలకు త్వరలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఓటర్లు తమ వివరాలను తెలుసుకునేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ పోర్టల్ ను ఆధునికీకరించింది. ఓటర్ల జాబితాలో తమ పేరు ఉందో లేదో తెలుసుకోవాలనుకుంటున్నారా ఏ పోలింగ్ కేంద్రంలో ఓటు వేయాలో ముందుగానే నిర్ధారించుకోవాలనుకుంటున్నారా అయితే ఇక సులువుగా తెలుసుకోవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఓటర్లకు అవసరమైన వివరాలన్నీ అందుబాటులోకి తెచ్చేలా రాష్ట్ర ఎన్నికల కమిషన్ తన పోర్టల్‌ను ఆధునికీకరించింది. ఈ పోర్టల్ హ్ట్జూం://ంవఏ-వఏం.ఖజా.స్రశీజ.అఅ/ఖజాంవఏ/లో ఓటర్లు, ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థులకు ఉపయోగపడేలా పలు కొత్త ఆప్షన్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమాచారంతో పాటు ఫలితాలను సైతం ఎప్పటికప్పుడు తెలుసుకునేలా ఏర్పాట్లు చేస్తోంది.ఎలా తెలుసుకోవాలంటే: ఫొటో ఓటరు గుర్తింపు కార్డు (ఎపిక్) నంబరు నమోదు చేసి ఓటర్లు తమ వివరాలను తెలుసుకోవచ్చు. ఈ నంబరు అందుబాటులో లేకపోతే వ్యక్తిగత వివరాలను నమోదు చేసి ఎపిక్ నంబరును పొందే అవకాశం ఉంది. జిల్లా, మండలం, గ్రామ పంచాయతీ, కార్పొరేషన్, మున్సిపాలిటీ డివిజన్లు, వార్డుల వారీగా మొత్తం ఓటర్ల సంఖ్యను తెలుసుకోవచ్చు. పురుషులు, మహిళలు, ఇతర ఓటర్ల సంఖ్యకు సంబంధించిన వివరాలూ అందుబాటులో ఉంటాయి.ఓటర్లు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రం చిరునామా, లొకేషన్ వివరాలను ముందుగానే తెలుసుకోవచ్చు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏయే స్థానాలను ఏ కేటగిరికి కేటాయించారనే సమాచారాన్ని కూడా పోర్టల్‌లో పొందవచ్చు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వివరాల కోసం ప్రత్యేకంగా 'అభ్యర్థుల పోర్టల్' ఆప్షన్‌ను అందుబాటులో ఉంచారు. ఎన్నికల ఫలితాలు వెల్లడైన వెంటనే వాటిని తెలుసుకునేలా సదుపాయాలను రూపొందిస్తున్నారు. దీంతో ఓటర్లు కార్యాలయాల చుట్టూ తిరగకుండానే అవసరమైన సమాచారాన్ని ఆన్‌లైన్‌లో పొందేందుకు వీలవుతుంది.మూడు దశల్లో ఎన్నికలు: రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ బుధవారం షెడ్యూల్ విడుదల చేసింది. 13 నగరపాలక సంస్థలు, 87 పురపాలక సంఘాల్లో ఎన్నికలకు నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఎన్నికల ప్రవర్తనా నియమావళి తక్షణమే అమల్లోకి వచ్చింది. మున్సిపల్ ఎన్నికలతోపాటు జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికలను మూడు విడతల్లో చేపట్టాలని నిర్ణయించారు.రాష్ట్రంలో మొత్తం 123 పట్టణ స్థానిక సంస్థలకు రిజర్వేషన్లు ప్రకటించినప్పటికీ, ప్రస్తుతం వంద చోట్లే ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. శ్రీకాకుళం, రాజమహేంద్రవరం, కాకినాడ, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక



సంస్థలతోపాటు మరో 19 పురపాలక సంఘాల్లో డిసెంబరులో ఎన్నికలు జరిగే అవకాశముంది. వీటికి ప్రత్యేకంగా నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు.ఈ నేపథ్యంలో ఎన్నికలకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ పోర్టల్ ఓటర్లకు ఉపయోగపడనుంది. ఓటరు జాబితాలో పేరు, ఎపిక్ నంబరు, పోలింగ్ కేంద్రం వివరాలను ముందుగానే పరిశీలించుకోవడం ద్వారా ఎన్నికల సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించుకోవచ్చు.

# విస్తరిస్తోన్న 'ఇన్‌ఫ్లూయెంజా' వైరస్ ఈ లక్షణాలు కనిపిస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఇవే!



హైదరాబాద్‌లో ఇన్‌ఫ్లూయెంజా ఎ వైరస్ చిన్నపిల్లల్లో వేగంగా విస్తరిస్తోంది. నిలోఫర్, పలు ప్రైవేట్ ఆసుపత్రులు రోగులతో నిండిపోయింది. ఇన్‌ఫ్లూయెంజాను సాధారణంగా తీసుకోవద్దని వైద్యులు హెచ్చరిస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన ఐదేళ్ల చిన్నారికి జ్వరం, దగ్గు, ఒళ్లు నొప్పులు వచ్చాయి. మొదట అది సాధారణ జ్వరమే అనుకుని, వైద్యుల సలహా మేరకు ఇంట్లోనే చికిత్స అందించారు. అయితే నాలుగు రోజులైన తగ్గకపోవడంతో ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు, తీవ్రమైన అలసట మొదలవడంతో వెంటనే ఆసుపత్రిలో చేర్చారు. చివరకు పరీక్షలలో ఇన్‌ఫ్లూయెంజా ఎ వైరస్ ఉన్నట్లు డాక్టర్లు నిర్ధరించారు. ప్రస్తుతం ఆ చిన్నారికి చికిత్స అందిస్తున్నారు.చాపకింద నీరులా విస్తరిస్తోన్న ఇన్‌ఫ్లూయెంజా ఎహైదరాబాద్ నగరమంతటా ఇన్‌ఫ్లూయెంజా వైరస్ వేగంగా వ్యాపిస్తోంది.ముఖ్యంగా ఇన్ఫుయెంజా ఎ రకం వైరస్ విస్తృతంగా వ్యాపిస్తోంది. నీలోఫర్‌తో పాటు పలు ప్రైవేట్ పిల్లల వైద్యశాలలు రోగులతో కిక్కిరిసిపోతున్నాయి.60 ఏళ్లు పైబడిన చాలా మంది ఆసుపత్రిలో చేరుతున్నారని, కొన్ని కేసులు ప్రాణాపాయ స్థితికి చేరుకుంటున్నాయని వైద్యులు నివేదిస్తున్నారు.ఈ అనారోగ్యాన్ని కేవలం సాధారణ జ్వరంగా కొట్టిపారేయడం ప్రమాదకరమని, ఎందుకంటే ఈ వైరస్ ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతుందని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.చాపకింద నీరులా విస్తరిస్తోన్న ఇన్‌ఫ్లూయెంజా ఎ లక్షణాలు ఇవేఇన్‌ఫ్లూయెంజా సోకిన వ్యక్తులలో సాధారణంగా ఆకస్మికంగా అధిక జ్వరం, గొంతు నొప్పి, పొడి దగ్గు, తీవ్రమైన తలనొప్పి, ఒళ్లు నొప్పులు, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి.తుమ్మడం, దగ్గడం ద్వారా గాలిలోకి విడుదలయ్యే తుంపరల ద్వారా ఈ వైరస్ ఒకరి నుంచి మరొకరికి వేగంగా వ్యాపిస్తుంది.ఇన్‌ఫ్లూయెంజాను కేవలం సాధారణ జ్వరంగా కొట్టిపారేయడం ప్రమాదకరం. ఎందుకంటే ఈ వైరస్ ఊపిరితిత్తులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. చిన్నపిల్లలు, వృద్ధులు, గర్భిణీలు వంటి బలహీనమైన రోగనిరోధక వ్యవస్థ ఉన్న వ్యక్తులకు, అలాగే మధుమేహం, ఆస్తమా వంటి దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారికి ఈ వైరస్ సోకే ప్రమాదం ఎక్కువ - ప్రొఫెసర్ డాక్టర్ రాజారావు, గాంధీ ఆసుపత్రిసాధారణ జ్వరంగా భావిస్తే ముప్పేసాధారణ జ్వరానికి, ఇన్‌ఫ్లూయెంజాతో సంబంధం ఉన్న ప్రమాదకరమైన పరిస్థితికి మధ్య తేడాను గుర్తించడం అత్యంత కీలకమని వైద్యులు అంటున్నారు.మొదట్లో సాధారణ ఫ్లూ లాగా కనిపించినప్పటికీ కొందరిలో ఈ వైరస్ వేగంగా ఊపిరితిత్తులకు వ్యాపిస్తుంది.తీవ్రమైన శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు, ఆయాసం పెరగడం, గురక, వేగంగా శ్వాస తీసుకోవడం, ఛాతీ నొప్పి లేదా ఛాతీలో బరువుగా ఆక్సిజన్ స్థాయిలు తగ్గడం, తల తిరగడం, స్పృహ కోల్పోవడం, తీవ్రమైన నిద్రమత్తు, గందరగోళం, లేదా నిరంతర వాంతులు వంటి లక్షణాలు కనిపిస్తే, ఆలస్యం చేయకుండా వెంటనే ఆసుపత్రిలో చేరాలి.

### తీసుకోవలసిన జాగ్రత్తలు ఇవే

చిన్న పిల్లలను బహిరంగ ప్రదేశాలకు, రద్దీగా ఉండే ప్రాంతాలకు దూరంగా ఉంచడం మంచిది.ఒకవేళ అలాంటి ప్రదేశాలకు వెళ్లడం తప్పనిసరి అయితే, మాస్క్ ధరించాలి.సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులను క్రమం తప్పకుండా శుభ్రం చేసుకోవాలి.కళ్లు, ముక్కు, నోటిని తరచుగా తాకడం మానుకోవాలి. మరిగించి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలి.పోషకమైన ఆహారం, విటమిన్ సి అధికంగా ఉండే పండ్లను తీసుకోవడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంచుకోవచ్చు.

# 24 గంటల్లోనే నో డ్యూస్, కుల ధ్రువపత్రాలు: రాష్ట్ర ఎన్నికల కమిషనర్

పరిపాలనాపరమైన ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికలను ఒకే షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. పరిపాలనాపరమైన ఇబ్బందులు ఉండకూడదనే ఉద్దేశ్యంతో స్థానిక సంస్థల ఎన్నికలను ఒకే షెడ్యూల్ ప్రకారం నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. 100 పట్టణ స్థానిక సంస్థలకు ఇప్పటికే నోటిఫికేషన్ విడుదల చేశామన్నారు. ఈ ఎన్నికలు ముగిసేలోగా మిగిలిన 23 కార్పొరేషన్లు, మున్సిపాలిటీలకు సంబంధించిన షెడ్యూల్, నోటిఫికేషన్లను విడుదల చేస్తామని ఆయన తెలిపారు. అలాగే బరిలో నిలవాలనుకునేవారు దరఖాస్తు చేసిన 24 గంటల్లో నో డ్యూస్, కుల ధ్రువపత్రాలు జారీ చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు పేర్కొన్నారు.ఎన్నికల సంఘం కార్యదర్శి మల్లికార్జున, పురపాలకశాఖ కమిషనర్ సంపత్ కుమార్‌లతో కలిసి ఎస్ఈసీ పునేఠా స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌ను విడుదల చేశారు. దాంతో పాటు మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్‌ను బుధవారం జారీ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఈసీ విలేకరులతో మాట్లాడారు."15 రోజుల్లోపు ఎన్నికల ప్రక్రియను ప్రారంభించాలని హైకోర్టు, సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల మేరకు స్థానిక సంస్థల అన్నింటికీ ఒకేసారి షెడ్యూల్ జారీ చేశాం. సకాలంలో నిర్వహించకపోతే కోర్టు ధిక్కారణను ఎదుర్కోవాల్సి ఉంటుంది. "సర్" తుది నోటిఫికేషన్ వెలువడేలోగా షెడ్యూల్ ప్రకటించకపోతే రెండు నెలలుగా చేస్తున్న ఏర్పాట్లన్నీ నిష్ఫలమవుతాయి" అని పునేఠా వివరించారు.ఫలితాలు వెలువడే వరకు అభ్యర్థులకు భద్రత: స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు వెలువడిన 60 రోజుల వరకు బ్యాలెట్ పత్రాలు భద్రపరచాలని నిర్ణయించింది. ఇప్పటివరకు 30 రోజుల వరకే అందుబాటులో ఉండేవని, రాజకీయ పార్టీల విజ్ఞప్తి మేరకు ఈ నిర్ణయం తీసుకున్నామని ఎస్ఈసీ తెలిపింది. ఫలితాలు వెలువడే వరకు అభ్యర్థులకు భద్రత కల్పించాలని ఎస్పీలను ఆదేశించామని వివరించింది. సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాల్లో తగిన ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొంది. ఎన్నికల నిర్వహణకు కేంద్ర బలగాలు అవసరమా అనేది డీజీపీ పరిశీలిస్తారని చెప్పింది. ఎన్నికల్లో బందోబస్తు ఏర్పాట్ల కోసం ప్రత్యేకంగా ఐజీని కేటాయిస్తున్నారుని, మద్యం నియంత్రణకు ఆదేశాలిచ్చామని వెల్లడించింది.జిల్లా ఎన్నికల పరిశీలకులుగా సీనియర్ ఐఏఎస్ అధికారులు, వ్యయ పరిశీలకులుగా ఐఆర్ఎస్ అధికారులను నియమించనుంది. ఇప్పటికే అమలవుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను యథావిధిగా నిర్వహించొచ్చనని స్పష్టం చేసింది. ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు కొత్తగా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు ప్రారంభించటానికి వీల్లేదని పేర్కొంది. ఏకగ్రీవ పంచాయతీలకు




ప్రోత్సాహకాలు అందించటం లేదని వెల్లడించింది.రాష్ట్ర, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూంలు: "ఎన్నికల నిర్వహణపై ప్రజల నుంచి ఫిర్యాదుల స్వీకరణకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో కంట్రోల్ రూంలు ఏర్పాటు చేస్తున్నాం. ఫిర్యాదులపై తక్షణమే స్పందించేలా ప్రత్యేక వ్యవస్థను అందుబాటులోకి తెస్తాం. బ్యానర్లు, ఫ్లెక్సీల వినియోగం, ఇతర ప్రచార కార్యక్రమాలపై నియంత్రణ ఉంటుంది. అనుమతులు లేకుండా ప్రచారాలు నిర్వహించవద్దు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నాటికి నామినేషన్లను ఆన్‌లైన్‌లో దాఖలు చేసే విధానం అమల్లోకి వచ్చేలా చర్యలు తీసుకుంటాం. ఇందుకు అవసరమైన సాంకేతిక సహకారం అందించాలని ప్రభుత్వానికి ప్రతిపాదిస్తాం" అని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తెలిపారు.

# కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాలకు సైట్ క్లియరెన్స్

## టెండర్లకు సిద్ధమైన ఏపీఏడీసీఎల్

కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాల నిర్మాణానికి పౌరవిమానయాన మంత్రిత్వశాఖ సైట్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జారీచేసింది. వీటి డీపీఆర్‌ల తయారీకి అనుమతులిచ్చింది. కుప్పం, శ్రీకాకుళంలో విమానాశ్రయాల నిర్మాణానికి పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సైట్ క్లియరెన్స్ సర్టిఫికెట్ జారీ చేసింది. అలాగే, వాటికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్ట్ నివేదికల తయారీకి కూడా అనుమతి మంజూరు చేసింది. ఈమేరకు టెండర్లు పిలిచేందుకు రాష్ట్ర విమానాశ్రయాల అభివృద్ధి సంస్థ(ఏపీఏడీసీఎల్) సిద్ధమైంది. రక్షణ మంత్రిత్వశాఖ, డైరెక్టర్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్స్(డీజీసీఏ), ఎయిర్‌పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియా(ఏఏఐ), ఇతర కేంద్ర ప్రభుత్వ సంస్థల మార్గదర్శకాలకు లోబడి అనుమతులు తీసుకోవాలని పేర్కొంది. అవసరమైతే పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వశాఖ నుంచి ఎన్ఓసీ పొందాలని నిర్దేశించింది.నెట్ జీరో సాధించటానికి వీలుగా : విమానాశ్రయాలను నిర్మించే ప్రదేశాలకు 150 కి.మీ. పరిధిలోని సివిలియన్ ఎయిర్‌పోర్టులపై థర్డ్ పార్టీ ఇంపాక్ట్ ఎసెస్‌మెంట్ రిపోర్టు అందించాలని స్పష్టం చేసింది. నెట్ జీరో సాధించటానికి వీలుగా కర్బన ఉద్గారాలను తగ్గించేందుకు తీసుకునే చర్యలు డీపీఆర్, ఎయిర్‌పోర్టు మాస్టర్ ప్లాన్‌లో చేర్చాలని



చెప్పింది.ల్యాండ్ పూలింగ్ విధానంలో 4,618 ఎకరాలు : అమరావతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మించనున్న విమానాశ్రయానికి సైట్ క్లియరెన్స్ కోసం అధికారులు దరఖాస్తు చేశారు. రెండు నెలల్లో మోకా నుంచి క్లియరెన్స్ వస్తుందని ఆశిస్తున్నారు. ఈలోగా 4,618 ఎకరాలను ల్యాండ్ పూలింగ్ విధానంలో సేకరించేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు.పీపీపీ-డీబీఎఫ్ ఓటీ విధానంలో : పీపీపీ-డీబీఎఫ్ ఓటీ(డిజైన్, బిల్డ్, ఫైనాన్స్, ఆపరేట్ అండ్ (ట్రాన్స్‌ఫర్) విధానంలో విమానాశ్రయాన్ని నిర్మించనున్నారు. మొదటి దశలో రూ.4,419 కోట్లు వెచ్చించనున్నారు. ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కింద రూ.1,087 కోట్లతో రోడ్లు, డ్రెయిన్లు, ఇతర మౌలిక వసతులు కల్పించనున్నారు. శ్రీకాకుళం విమానాశ్రయానికి ఈ ఏడాది మే 6న, కుప్పం విమానాశ్రయానికి జూన్ 15న ఏపీఏడీసీఎల్ సైట్ క్లియరెన్స్‌ల కోసం దరఖాస్తు చేయగా మూడు, నాలుగు నెలల్లోనే అనుమతులు వచ్చాయని గుర్తుచేస్తున్నారు.కుప్పంలో 1,788 ఎకరాల్లో విమానాశ్రయం : కుప్పంలో 1,788 ఎకరాల్లో విమానాశ్రయాన్ని నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే 1,300 ఎకరాలు సేకరించింది. క్యాపెక్స్ విధానం కింద తొలిదశలో రూ.734 కోట్లు వెచ్చించనుంది. ఈ ఎయిర్‌పోర్టును బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయంతో బండ్లింగ్ చేయించాలని అధికారులు భావిస్తున్నారు. ఈమేరకు ఏఏఐకి ప్రతిపాదనలు పంపించనున్నారు. ఇప్పటికే ఏఏఐ పరిధిలోని పదకొండు విమానాశ్రయాలను ఐదు బండిల్స్‌గా విభజించి లీజుకు ఇవ్వాలనే మోకా ప్రతిపాదనలకు ఆమోదం లభించింది. ఇందులో తమిళనాడులోని తిరుచిరాపల్లి అంతర్జాతీయ విమానాశ్రయంతో తిరుపతి ఎయిర్‌పోర్టును బండ్లింగ్ చేసి ప్రైవేటు సంస్థకు అప్పగించేందుకు వీలుగా ఏఏఐ ఆసక్తి వ్యక్తీకరణ ప్రకటన ఇదివరకే జారీ అయ్యింది.శ్రీకాకుళం విమానాశ్రయ నిర్మాణానికి తొలిదశలో రూ.392 కోట్లు ఖర్చుపెట్టాలని సర్కారు నిర్ణయించింది. దీన్ని ఏఏఐ భాగస్వామ్యంతో చేపట్టనుంది. అందుకు అనుగుణంగా రాయితీ ఒప్పందాన్ని ఏఏఐ పరిశీలనకు పంపింది. విమానాశ్రయ నిర్మాణానికి 1,185.86 ఎకరాలు గుర్తించింది.

# హైదరాబాద్ శివారులో అగ్నిప్రమాదం.. పూర్తిగా కాలిపోయిన రెనాల్ట్ కారు

**అన్నోజిగూడ ఫ్లైఓవర్‌పై కారులో చెలరేగిన మంటలు**

**వరంగల్ నుంచి వస్తున్న నలుగురు ప్రయాణికులు సురక్షితం**

**మంటలను గమనించి వెంటనే కారు దిగిపోయిన ప్రయాణికులు**

**ప్రమాదానికి కారణంపై పోలీసుల విచారణ**




హైదరాబాద్ శివారులోని మేడ్చల్ జిల్లాలో పెను ప్రమాదం తప్పింది. అన్నోజిగూడ ఫ్లైఓవర్‌పై వేగంగా వెళ్తున్న ఓ కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన ప్రయాణికులు వెంటనే కారు నుంచి కిందకు దిగిపోవడంతో నలుగురు సురక్షితంగా బయటపడ్డారు.వరంగల్‌కు చెందిన నలుగురు వ్యక్తులు ఓ రెనాల్ట్ పెట్రోల్ కారులో ప్రయాణిస్తున్నారు. పోచారం ఐటీ కారిడార్ పరిధిలోని అన్నోజిగూడ ఫ్లైఓవర్‌పైకి రాగానే, కారు ఇంజిన్ భాగం నుంచి అకస్మాత్తుగా మంటలు వ్యాపించాయి. వెంటనే దీనిని గమనించిన ప్రయాణికులు కారును నిలిపివేసి కిందకు దిగిపోయారు. చూస్తుండగానే మంటలు కారు అంతటా వ్యాపించి, వాహనం పూర్తిగా దగ్ధమైంది.ప్రయాణికులు వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది తీవ్రంగా శ్రమించి మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సైతం అక్కడికి చేరుకుని ఘటనా స్థలాన్ని పరిశీలించారు.సాంకేతిక లోపం కారణంగానే ఈ ప్రమాదం జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలపై దర్యాప్తు చేపట్టారు.

# కూరగాయలు కొంటుండగా కుప్పకూలిన వ్యక్తి.. గుండెపోటుతో మృతి

**సూర్యాపేట జిల్లాలో విషాద ఘటన**

**కూరగాయలు కొంటుండగా కుప్పకూలిన వ్యక్తి**

**గుండెపోటుతో మృతి చెందినట్టు ప్రాథమిక నిర్ధారణ**

**సీపీఆర్ చేసి కాపాడేందుకు విఫలయత్నం చేసిన స్థానికులు**

**సీసీ కెమెరాల్లో రికార్డైన సంఘటన**



సూర్యాపేట జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. కూరగాయలు కొనుగోలు చేసేందుకు మార్కెట్‌కు వెళ్లిన ఓ వ్యక్తి, అక్కడికక్కడే కుప్పకూలి గుండెపోటుతో మృతి చెందాడు. ఈ హృదయ విదారక ఘటన సూర్యాపేట జిల్లా, చిలుకూరు మండలం, బేతవోలు గ్రామంలో జరిగింది.బేతవోలు గ్రామానికి చెందిన బెజవాడ శ్రీనివాస్ అనే వ్యక్తి కూరగాయల కోసం స్థానిక మార్కెట్‌కు వెళ్లారు. అక్కడ ఓ బండి వద్ద కూరగాయలు కొనుగోలు చేస్తుండగా, ఉన్నట్టుండి అస్వస్థతకు గురై బండి కింద పడిపోయాడు. ఇది గమనించిన స్థానికులు వెంటనే స్పందించి, శ్రీనివాస్‌ను బయటకు తీసి ప్రథమ చికిత్స (సీపీఆర్) చేశారు. ప్రాణం కాపాడేందుకు శాయశక్తులా ప్రయత్నించారు.అనంతరం మెరుగైన చికిత్స కోసం హుటాహుటిన సమీపంలోని కోదాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయితే, శ్రీనివాస్‌ను పరీక్షించిన వైద్యులు, అతను అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. శ్రీనివాస్ గుండెపోటు కారణంగా మరణించి ఉండవచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు. ఈ విషాదకర సంఘటన మొత్తం అక్కడి సీసీ కెమెరాల్లో రికార్డయింది.

# జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక నామినేషన్ కేంద్రాలు: వైసీపీ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్ చేసిన హైకోర్టు

**జిల్లా కేంద్రాల్లో ప్రత్యేక నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైసీపీ అభ్యర్థన**

**నామినేషన్ల ప్రక్రియ స్వేచ్ఛగా జరగాలంటున్న పిటిషనర్**

**కేవలం అనుమానాలతో ఆదేశాలివ్వలేమన్న ఈసీ, ప్రభుత్వం**

**ఇతర రెండు పిటిషన్లపై విచారణ నేటికి వాయిదా**



స్థానిక సంస్థల ఎన్నికల్లో నామినేషన్ల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించేలా ఆదేశించాలని కోరుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ దాఖలు చేసిన పిటిషన్‌పై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో వాదనలు ముగిశాయి. ప్రతి జిల్లా కేంద్రంలో ఎన్నికల అధికారి పర్యవేక్షణలో ప్రత్యేక నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరుతూ వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. బుధవారం ఇరుపక్షాల వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ కిరణ్మయి తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించారు.పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది వీరా రెడ్డి వాదనలు వినిపిస్తూ.. సాధారణ నామినేషన్ కేంద్రాలు సరిపోవని, అభ్యర్థుల భద్రత దృష్ట్యా ప్రతి జిల్లా కేంద్రంలో అదనపు కేంద్రాలు అవసరమని కోర్టుకు విన్నవించారు. ఈ అంశంపై ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘానికి వినతిపత్రం సమర్పించినా ఎలాంటి స్పందన రాలేదని ఆయన ధర్మాసనం దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున అడ్వకేట్ జనరల్ దమ్మాల శ్రీనివాస్, ఎన్నికల సంఘం తరఫున న్యాయవాది అశ్విని కుమార్ వాదనలు వినిపించారు. నామినేషన్ల దాఖలుకు మూడు రోజుల సమయం ఉంటుందని, ఎవరైనా అడ్డుకుంటే ఎన్నికల అధికారికి ఫిర్యాదు చేసే వెసులుబాటు ఉందని తెలిపారు. కేవలం అనుమానాల ప్రాతిపదికన న్యాయస్థానం ఆదేశాలు జారీ చేయలేదని వారు స్పష్టం చేశారు. జిల్లా కేంద్రాల్లో నామినేషన్ కేంద్రాల ఏర్పాటు అనేది ఎన్నికల అధికారి విచక్షణకు లోబడి ఉంటుందని, ప్రస్తుత నిబంధనల్లో దానికి అవకాశం లేదని వివరించారు. ఇప్పటికే నామినేషన్, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని పోలీసు ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు కోర్టుకు నివేదించారు.ఇదే సమయంలో, స్థానిక ఎన్నికల్లో కేంద్ర బలగాలను మోహరించాలని, కుల ధ్రువీకరణ, నిరభ్యంతర పత్రాలను సకాలంలో జారీ చేయాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన మరో రెండు పిటిషన్లపై విచారణను జస్టిస్ వి. సుజాత గురువారానికి వాయిదా వేశారు.

# దూసుకెళ్తున్న ఐటీ స్టాక్స్... 8 శాతం పెరిగిన ఐటీ ఇండెక్స్

అక్టోబర్ 15న నిఫ్టీ ఐటీ సూచీ 2 శాతం లాభపడి అగ్రగామిగా నిలిచింది. దీంతో మూడు సెషన్లలో ఐటీ ఇండెక్స్ దాదాపు 8 శాతం పెరిగింది. ఇన్ఫోసిస్, టీసీఎస్, హెచ్‌సీఎల్‌టెక్ షేర్లు 3 శాతం చొప్పున పెరిగాయి. అక్టోబర్ 15న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సూచీ 30,856.90 పాయింట్ల వద్ద నెల రోజులకు పైగా కాలంలోనే అత్యధిక స్థాయికి చేరుకుంది. అంతకుముందు టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ ఫలితాలు అంచనాలకు మించి ఉండడంతో ఐటీ స్టాక్ ల్లో సానుకూలత కనిపిస్తోందని నిపుణులు చెబుతున్నారు. మరోవైపు ఆసియాలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన కంపెనీల షేర్లు వాల్ స్ట్రీట్‌లో రాత్రికి రాత్రి భారీగా పడిపోవడం మార్కెట్ సెంటిమెంట్‌ను బలపరిచింది.నిఫ్టీ ఐటీలో ఒరాకిల్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సాఫ్ట్‌వేర్ మాత్రమే నష్టాల్లో ట్రేడ్ అయింది. అమెరికా ద్రవ్యోల్బణం అంచనాలకు మించి ఆగస్టులో 3.4 శాతం నుంచి సెప్టెంబర్‌లో 3.7 శాతానికి పెరగడంతో అక్టోబర్‌లో ఫెడ్ మరోసారి వడ్డీ రేట్లను పెంచే అవకాశం పెరిగింది. ఈ ఆందోళన అమెరికా మార్కెట్‌లో భారీ అమ్మకాలకు దారితీసింది, ఫలితంగా టెక్-హెవీ నాస్‌డాక్‌లో 1.88 శాతం షార్ప్ దిద్దుబాటు చోటుచేసుకుంది. ఏఐ స్టాక్స్ ఎక్కువగా అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఈ భయం దక్షిణ కొరియా, జపాన్‌లకు కూడా వ్యాపించి, ఈరోజు ఉదయం ట్రేడింగ్‌లో ఆ దేశాల మార్కెట్లపై ప్రభావం చూపింది. నిక్కీ 4% పైగా, కోస్పి 7% కంటే ఎక్కువగా పడిపోయాయి. దూసుకెళ్తున్న ఐటీ స్టాక్స్.. 5 శాతం పెరిగిన హెచ్‌సిఎల్ టెక్నాలజీస్ షేర్లు..! భారత మార్కెట్ దృక్కోణం నుంచి చూస్తే, ఏఐ స్టాక్స్‌లో వచ్చిన ఈ దిద్దుబాటు ఒక సానుకూల పరిణామంగా నిపుణులు చెబుతున్నారు. భారతీయ స్టాక్‌లను అమ్మి, ఏఐ స్టాక్‌లను కొనుగోలు చేస్తున్న ఎఫ్‌ఐఐలు ఈ ధోరణి మారే అవకాశం ఉందని చెబుతున్నారు. రాబోయే బడ్జెట్‌లో ఆర్థిక మంత్రిత్వ శాఖ దీర్ఘకాలిక మూలధన లాభాలపై పన్ను విధింపును పునఃపరిశీలించవచ్చనే సూచనలు, మార్కెట్‌ను నిలకడగా ఉంచే సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయి.



హెచ్‌సీఎల్‌టెక్ ఫలితాల తర్వాత ఐటీ స్టాక్స్‌లో కనిపించిన బలం, దాని చుట్టూ ఉన్న ఆశావాదం ఐటీ సూచీని బలంగా నిలబెడుతుందని జియోజిత్ ఇన్వెస్ట్‌మెంట్స్ చీఫ్ ఇన్వెస్ట్‌మెంట్ స్ట్రాటజిస్ట్ వి.కె. విజయకుమార్ చెప్పారు. వాల్ స్ట్రీట్, ఆసియాలో చిప్ స్టాక్స్ పడిపోవడంతో ప్రపంచవ్యాప్త ఈక్విటీ అమ్మకాలు తీవ్రమయ్యాయని నిపుణులు చెబుతున్నారు. ఇది ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్రేడ్‌లో ఈ ఏడాది వచ్చిన ఉధృతమైన ర్యాలీని మరింతగా తగ్గించిందని వివరిస్తున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# 6 శాతానికి పైగా పడిపోయిన కెనరా బ్యాంకు షేర్లు..!

త్రైమాసిక ఫలితాల తర్వాత గురువారం, అక్టోబర్ 15న ఉదయం ట్రేడింగ్‌లో కెనరా బ్యాంక్ షేర్లు 6 శాతం కంటే ఎక్కువ పడిపోయాయి. అంతకుముందు రోజు అంటే అక్టోబర్ 14న బ్యాంక్ తన 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి జూలై-సెప్టెంబర్ త్రైమాసిక్27) ఫలితాలను ప్రకటించింది. కెనరా బ్యాంక్ షేరు ధర అంతకుముందు ముగింపు ధర రూ.124.85తో పోలిస్తే, రూ.124.65 వద్ద ప్రారంభమై, 6 శాతానికి పైగా పడిపోయి రూ.116.80కి చేరుకుంది. ఇది అక్టోబర్ 1న నమోదైన 52 వారాల కనిష్ట ధర రూ.116.55కి చాలా దగ్గరగా ఉంది. కెనరా బ్యాంక్ సెప్టెంబర్ త్రైమాసికానికి గాను తన లాభం గత ఏడాదితో పోలిస్తే 8.40% పెరిగి రూ.5,175 కోట్లకు చేరుకుందని ప్రకటించింది.ఈ త్రైమాసికంలో నికర వడ్డీ ఆదాయం గత ఏడాదితో పోలిస్తే 20.39% పెరిగి రూ.11,005 కోట్లకు చేరుకోగా, నికర వడ్డీ మార్జిన్ 2.52% నుంచి 2.53%కి మెరుగుపడింది. ఈ త్రైమాసికంలో గ్లోబల్ డిపాజిట్లు 13.13% వృద్ధితో రూ.16,97,305 కోట్లకు చేరుకోగా, గ్లోబల్ అడ్వాన్సులు (రుణాలు) 19.46% వృద్ధితో రూ.13,75,060 కోట్లకు పెరిగాయి. ఆస్తుల నాణ్యత విషయానికి వస్తే, స్థూల 102 బేసిస్ పాయింట్లు తగ్గి 1.33 శాతానికి, నికర 24 బేసిస్ పాయింట్లు తగ్గి 0.30%కి చేరుకున్నాయి. అక్టోబర్ 14న ఈ షేరు 3.87% లాభంతో 124.85 వద్ద ముగిసింది. అయితే, తర్వాతి ట్రేడింగ్ సెషన్‌లో భారీగా లాభాల స్వీకరణ జరగడంతో షేరు ధర పడిపోయింది.భారీగా పెరిగిన ఐఎఫ్‌సీఐ షేర్లు.. మూడు సెషన్లలో 13.7 శాతం పెరిగిన స్టాక్..! కాగా ఈ రోజు స్టాక్ మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి. ఉదయం 10:15 గంటలకు సెన్సెక్స్ 1,012.86 పాయింట్లు లేదా 1.39% పెరిగి 73,794.75 వద్ద, నిఫ్టీ 292.35 పాయింట్లు లేదా 1.29% పెరిగి 22,915.05 వద్ద కొనసాగుతున్నాయి. ఐటీ సూచీ 2.4% వృద్ధి చెందడంతో, గత మూడు సెషన్లలో ఈ సూచీ మొత్తం దాదాపు 8.3% లాభాన్ని నమోదు చేసింది. ఇన్ఫోసిస్, టీసీఎస హెచ్‌సిఎల్ టెక్ ఒక్కొక్కటి 3% చొప్పున లాభపడ్డాయి. టెక్ మహీంద్రా 3.5 శాతం, 1.7 శాతం పెరిగాయి. హెచ్‌సిఎల్ టెక్ ఫలితాల తర్వాత ఐటీ షేర్లలో సానుకూలత కనిపిస్తోంది. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి




మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఇన్వెస్టర్లకు పండగే.. గ్రే మార్కెట్‌లో ప్రీమియంలో ట్రేడవుతోన్న షేర్లు..!

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ అక్టోబర్ 21 ప్రారంభం కానుంది. రిలయన్స్ ఇండస్ట్రీస్ డిజిటల్ అనుబంధ సంస్థ అయిన ఈ కంపెనీ బుధవారం నాడు అహ్మదాబాద్‌లోని గుజరాత్ కంపెనీల రిజిస్ట్రార్ వద్ద తన రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ను దాఖలు చేసింది. ఐపీఓ అక్టోబర్ 21 ప్రారంభం అయి అక్టోబర్ 23న ముగుస్తుంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ.1,065- రూ.1,119 మధ్య ఐపీఓ ధరల శ్రేణిని కూడా ప్రకటించింది. ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా కంపెనీ రూ.28,755 కోట్ల నుండి రూ.30,213 కోట్ల వరకు నిధులను సమీకరించే అవకాశం ఉంది. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓలో ఆఫర్-ఫర్-సేల్ భాగం ఏమీ లేకుండా గరిష్టంగా 27 కోట్ల ఈక్విటీ షేర్ల పూర్తిగా ఫ్రెష్ ఇష్యూతో ఉంది.ప్రస్తుత వాటాదారులు ఈ పబ్లిక్ ఇష్యూ ద్వారా తమ వాటాలలో దేనినీ విక్రయించరు. ముసాయిదా పత్రాల ప్రకారం ఈ షేర్లు అక్టోబర్ 28న స్టాక్ మార్కెట్‌లో అరంగేట్రం చేయనున్నాయి. వీటిని బీఎస్ఈ, ఎన్ఎస్ఈ రెండింటిలోనూ లిస్ట్ చేయాలని ప్రతిపాదించారు. ముసాయిదా పత్రాలలో ప్రతిపాదించిన సుమారు రూ.35,000 కోట్లతో పోలిస్తే సవరించిన ఇష్యూ పరిమాణం దాదాపు 14 శాతం తక్కువగా ఉంది. అయినప్పటికీ దేశంలోనే అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా ఈ ఐపీఓ నిలవనుంది. 2024లో హ్యుందాయ్ మోటార్ ఇండియా ఐపీఓ ద్వారా రూ.27,870 కోట్లను సేకరించింది. పెట్టుబడిదారులు కనీసం 12 షేర్ల కోసం బిడ్ చేయవచ్చు. ఒక్కో షేరు ముఖ విలువ రూ.10 ఉంటుంది.ఒక్క కారణంతో కుప్పకూలిన స్టాక్ మార్కెట్.. కోస్పి స్ట్రీట్‌లో అమ్మకాల సునామీ.. రూ. లక్షల కోట్ల సంపద ఆవిరి.. ఉద్యోగుల రిజర్వేషన్ విభాగం కింద బిడ్ చేసే అర్హతగల




ఉద్యోగులకు కంపెనీ ఒక్కో ఈక్విటీ షేరుపై రూ.54 తగ్గింపును కూడా అందించింది. వచ్చిన నిధులతో తన ప్రధాన అనుబంధ సంస్థ అయిన రిలయన్స్ జియో ఇన్ఫోకామ్ లిమిటెడ్ కొన్ని రుణాలను తిరిగి చెల్లించడానికి ఉపయోగించనున్నారు. జియో, కోటక్ మహీంద్రా క్యాపిటల్ కో., మోర్గాన్ స్టాన్లీ ఇండియా కో., బోఫా సెక్యూరిటీస్ ఇండియా లిమిటెడ్, యాక్సిస్ క్యాపిటల్ లిమిటెడ్, బీఎన్‌పీ పరిబాస్, సిటీగ్రూప్ గ్లోబల్ మార్కెట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మరియు గోల్డ్‌మన్ సాక్స్ (ఇండియా) సెక్యూరిటీస్ తదితర సంస్థలను బుక్ రన్నింగ్ లీడ్ మేనేజర్లుగా నియమించింది. ప్రస్తుతం జియో ప్లాట్‌ఫామ్స్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్ 66.43% వాటాను కలిగి ఉంది. మెటా ప్లాట్‌ఫామ్స్ తన అనుబంధ సంస్థ జాధు హోల్డింగ్స్ ఎల్ఎల్‌సి ద్వారా 9.98% వాటాను కలిగి ఉండగా, గూగుల్ ఇంటర్నేషనల్ ఎల్ఎల్‌సి 7.73% వాటాను కలిగి ఉంది. కేకేఆర్ కో, విస్టా ఈక్విటీ పార్ట్‌నర్స్ మేనేజ్‌మెంట్ ఎల్ఎల్‌సి తమ సంబంధిత అనుబంధ ఫండ్‌ల ద్వారా జియో ప్లాట్‌ఫామ్స్‌లో చెరో 2.31% వాటాను కలిగి ఉన్నాయి. సిల్వర్ లేక్ 1.88% వాటాను కలిగి ఉండగా, దాని తర్వాత ముబడాలా ఇన్వెస్ట్‌మెంట్ కో 1.85% వాటాతో ఉంది. జనరల్ అట్లాంటిక్ 1.34 శాతమ, అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ 1.16% వాటాలను కలిగి ఉన్నాయి. జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ జీఎంపీ ట్రెండ్‌లు బుల్లిష్‌గా కొనసాగుతున్నాయని మార్కెట్ పరిశీలకులు అంటున్నారు. ఇన్వెస్టర్‌గెయిన్ ప్రకారం, జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ షేర్లు గ్రే మార్కెట్‌లో రూ.206 జీఎంపీ వద్ద అందుబాటులో ఉన్నాయి. ఇది నిన్నటి రూ.218 జీఎంపీ కన్నా రూ.12 తక్కువ. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# పోస్టాఫీస్ పథకాలు, బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్లలో ఏది బెటర్..!

మార్కెట్ రిస్క్ తీసుకోవడానికి ఇష్టపడని వారికి ఫిక్స్‌డ్ డిపాజిట్లు, పోస్ట్ ఆఫీస్ పొదుపు పథకాలు చక్కగా సరిపోతాయి. ఇవి రెండూ కచ్చితమైన రాబడిని అందిస్తాయి. స్టాక్ మార్కెట్ పై ఆధారపడి ఉండవు. అయితే వివిధ పథకాలలో వడ్డీ రేట్లు ఒకేలా ఉండవని గుర్తుంచుకోవాలి. కేవలం సౌలభ్యం ఆధారంగా ఎంపిక చేసుకోవడం వల్ల తక్కువ రాబడితో సరిపెట్టుకోవాల్సి రావచ్చు. ప్రస్తుతం పెద్ద బ్యాంకుల ఐదేళ్ల ఫిక్స్‌డ్ డిపాజిట్ల కంటే కొన్ని పోస్ట్ ఆఫీస్ పథకాలు అధిక వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. కొన్ని స్మాల్ ఫైనాన్స్ బ్యాంకులు కూడా అధిక ఎఫ్‌డి రేట్లను అందిస్తున్నాయి. నేషనల్ సేవింగ్స్ టైమ్ డిపాజిట్లు ప్రస్తుతం కాలపరిమితిని బట్టి 6.9 శాతం నుంచి 7.5 శాతం వరకు వడ్డీ రేట్లను అందిస్తున్నాయి. ఈ విభాగంలో ఐదేళ్ల డిపాజిట్ అత్యధిక రేటును అందిస్తుంది. ఇతర ప్రభుత్వ మద్దతు గల పథకాలు ఇంకా ఎక్కువ రేట్లను అందిస్తున్నాయి. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్ 7.7 శాతం వడ్డీ రేటును చెల్లిస్తోంది. కిసాన్ వికాస్ పత్ర పథకంలో 7.5 శాతం రేటును చెల్లిస్తున్నారు. మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ లో భాగంగా 7.4 శాతం వడ్డీని ఇస్తుండగా ప్రస్తుతం 7.1 శాతం వడ్డీని చెల్లిస్తోంది. సీనియర్ సిటిజన్ల కోసం సీనియర్ సిటిజన్స్ సేవింగ్స్ స్కీమ్ ఉంది. ఇందులో ఏడాదికి 8.2 శాతం వడ్డీని చెల్లిస్తున్నారు. సుకన్య సమృద్ధి పథకంలో 8.2 శాతం వడ్డీ రేటును చెల్లిస్తున్నారు. అత్యవసర నిధిని ఎక్కడ పెట్టుబడి పెట్టాలి..! బ్యాంక్ ఫిక్స్ డ్ డిపాజిట్ల విషయానికొస్తే బ్యాంక్ ఎఫ్‌డి రేట్లు ఆయా బ్యాంకులు, డబ్బును డిపాజిట్ చేసే కాలపరిమితిపై ఆధారపడి ఉన్నాయి. అక్టోబర్ 7, 2026 నాటికి సాధారణ వినియోగదారులకు ఐదేళ్ల ఎఫ్‌డి రేట్లు హెచ్ డీఎఫ్సీ బ్యాంకు దాదాపు 6.40 శాతం, ఐసీఐసీఐ బ్యాంకులో 6.50 శాతం,ఎస్బీఐలో 6.05 శాతం పీఎన్బీలో 6.10 శాతం వడ్డీ చెల్లిస్తున్నాయి. మూడేళ్ల డిపాజిట్ల విషయానికొస్తే ఈ బ్యాంకుల్లో రేట్లు 6.30 శాతం నుంచి 6.45 శాతం మధ్య ఉన్నాయి. పోస్ట్ ఆఫీస్ చిన్న పొదుపు పథకాలకు ప్రభుత్వ మద్దతు ఉంటుంది. ఇది సంప్రదాయ పెట్టుబడిదారులకు ఉన్న అతిపెద్ద ఆకర్షణలలో ఒకటి. బ్యాంకు డిపాజిట్లకు కూడా రక్షణ ఉంటుంది. డిపాజిట్ ఇన్సూరెన్స్ అండ్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ (డిఐసి), ప్రతి డిపాజిటర్‌కు, ప్రతి బ్యాంకులో రూ. 5 లక్షల వరకు అర్హత గల బ్యాంకు డిపాజిట్లకు, అసలు, వడ్డీ రెండింటినీ కలిపి కవరేజీని అందిస్తుంది. కేవలం అధిక రేటు సంపాదించడం కోసం చిన్న బ్యాంకులలో పెద్ద మొత్తాలను డిపాజిట్ చేసేటప్పుడు ఇది ముఖ్యమవుతుంది. దీర్ఘకాలిక భద్రత, పోటీ రేట్ల కోసం చూస్తున్న పొదుపరులకు, పోస్ట్ ఆఫీస్ పథకాలు ప్రస్తుతం ఆకర్షణీయంగా ఉన్నాయని నిపుణులు




చెబుతున్నారు. డిస్క్లైమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

# ఆంధ్ర, కర్ణాటక రంజీ మ్యాచ్ డ్రా.. ఆకట్టుకున్న ఎస్.వి. రాహుల్

**కర్ణాటకను ఆదుకున్న కరుణ్ నాయర్ కీలక ఇన్నింగ్స్**

**ఐదు వికెట్లతో రాణించిన ఆంధ్ర బౌలర్ ఎల్. మోహన్**

**మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన ఆంధ్ర ఆటగాడు ఎస్.వి. రాహుల్**



మూలపాడు వేదికగా ఆంధ్ర, కర్ణాటక జట్ల మధ్య జరిగిన రంజీ ట్రోఫీ మ్యాచ్ డ్రాగా ముగిసింది. నాలుగో రోజు ఆటలో కర్ణాటక బ్యాటర్ కరుణ్ నాయర్ బాధ్యతాయుతమైన ఇన్నింగ్స్‌తో రాణించడంతో ఆంధ్ర విజయావకాశాలు చేజారాయి. ఈ మ్యాచ్‌లో రెండు ఇన్నింగ్స్‌ల్లోనూ అద్భుత ప్రదర్శన కనబరిచిన ఆంధ్ర ఆటగాడు ఎస్.వి. రాహుల్ 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును దక్కించుకున్నాడు.నాలుగో రోజు ఆటలో కర్ణాటక తమ రెండో ఇన్నింగ్స్‌లో 9 వికెట్ల నష్టానికి 337 పరుగులు చేసింది. కరుణ్ నాయర్ కీలక ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. ఆంధ్ర బౌలర్లలో ఎల్. మోహన్ 5 వికెట్లతో సత్తా చాటగా, ఎస్. కుమార్ 3 వికెట్లు, టి. విజయ్ ఒక వికెట్ పడగొట్టారు.అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన ఆంధ్ర జట్టు, ఆట ముగిసే సమయానికి 4 వికెట్ల నష్టానికి 104 పరుగులు చేసింది. ఎస్.వి. రాహుల్ 85 బంతుల్లో 5 ఫోర్లతో 35 పరుగులు చేసి మరోసారి ఆకట్టుకున్నాడు. కర్ణాటక బౌలర్లలో శిఖర్ శెట్టి రెండు వికెట్లు తీయగా, బత్కళ్, బజాజ్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఈ మ్యాచ్‌ను వీక్షించేందుకు నాలుగు రోజుల పాటు క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్యంగా కేఎల్ రాహుల్‌ను చూసేందుకు అభిమానులు విశేష ఆసక్తి కనబరిచారు. భవిష్యత్తులో మరిన్ని ప్రతిష్ఠాత్మక మ్యాచ్‌లను రాష్ట్రంలో నిర్వహించాలని వారు ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్‌ను కోరారు.

# టీ20 ప్రపంచకప్ 2028: క్వాలిఫయర్స్‌లో కువైట్, సౌదీ అరేబియా విజయం

**టీ20 ప్రపంచకప్ 2028 ఆసియా సబ్-రీజినల్ క్వాలిఫయర్స్‌లో విజేతలుగా కువైట్, సౌదీ అరేబియా**

**ఈ విజయంతో ఆసియా రీజినల్ ఫైనల్స్‌కు అర్హత సాధించిన రెండు జట్లు**

**వీటితో పాటు బహ్రెయిన్, ఖతార్, మలేషియా, హాంగ్ కాంగ్ కూడా తదుపరి దశకు**

**2027లో జరగనున్న ఆసియా రీజినల్ ఫైనల్స్**

**'ప్లేయర్స్ ఆఫ్ ది టోర్నమెంట్'గా కువైట్ ఆటగాడు అద్నాన్ ఇద్రెస్, మలేషియా ఆటగాడు వీరన్‌దీప్ సింగ్**




2028లో జరగనున్న ఐసీసీ పురుషుల టీ20 ప్రపంచకప్‌నకు సంబంధించి ఆసియా సబ్-రీజినల్ క్వాలిఫయర్స్ టోర్నీలు ముగిశాయి. మలేషియా వేదికగా జరిగిన ఈ టోర్నీల్లో కువైట్, సౌదీ అరేబియా తమ తమ గ్రూపుల్లో ఛాంపియన్లుగా నిలిచాయి. ఈ విజయంతో ప్రపంచకప్ రేసులో ఈ రెండు జట్లు మరో ముందడుగు వేసి ఆసియా రీజినల్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి.సబ్-రీజినల్ క్వాలిఫయర్ 'ఏ' గ్రూప్‌లో కువైట్ అగ్రస్థానంలో నిలవగా, బహ్రెయిన్, ఖతార్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచి రీజినల్ ఫైనల్స్‌కు అర్హత పొందాయి. ఇక క్వాలిఫయర్ 'బి' గ్రూప్‌లో సౌదీ అరేబియా విజేతగా నిలిచింది. ఈ గ్రూప్ నుంచి హాంగ్ కాంగ్, ఆతిథ్య మలేషియా కూడా తదుపరి దశకు చేరాయి. ఈ రెండు టోర్నీలలో కలిపి మొత్తం 13 జట్లు పాల్గొనగా, 36 మ్యాచ్‌లు జరిగాయి.క్వాలిఫయర్ 'ఏ'లో అద్భుతంగా రాణించిన కువైట్ ఆటగాడు అద్నాన్ ఇద్రెస్, క్వాలిఫయర్ 'బి'లో మలేషియాకు చెందిన వీరన్‌దీప్ సింగ్ 'ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్' అవార్డులను గెలుచుకున్నారు.ఈ విజయంపై కువైట్ కెప్టెన్ మహమ్మద్ అస్లాం మాట్లాడుతూ "స్పష్టమైన ప్రణాళిక, క్రమశిక్షణతోనే విజయం సాధించాం. ఒత్తిడిలోనూ దూకుడుగా ఆడాం" అని తెలిపాడు. సౌదీ అరేబియా కెప్టెన్ వాజీ ఉల్ హసన్ స్పందిస్తూ "ఇది సౌదీ క్రికెట్‌కు చారిత్రక క్షణం. మా కష్టానికి తగిన ప్రతిఫలం దక్కింది" అని ఆనందం వ్యక్తం చేశాడు.ఈ ఆరు జట్లు 2027లో జరిగే ఆసియా రీజినల్ ఫైనల్స్‌లో తలపడతాయి. అందులో గెలిచిన జట్లు 2028 టీ20 ప్రపంచకప్ గ్లోబల్ క్వాలిఫయర్స్‌కు అర్హత సాధిస్తాయి.

# టీ20ల్లో చరిత్ర సృష్టించిన అభిషేక్.. సూర్యకుమార్ వరల్డ్ రికార్డు బ్రేక్!




భారత యువ ఓపెనర్ అభిషేక్ శర్మ టీ20 క్రికెట్‌లో సంచలనాలు సృష్టిస్తూ తన రికార్డుల వేటను కొనసాగిస్తున్నాడు. తన అద్భుతమైన ఫామ్‌తో దూసుకుపోతున్న ఈ యువ కెరటం, తాజాగా మరో ప్రపంచ రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు. వెస్టిండీస్‌తో నిన్న జరిగిన నాలుగో టీ20 మ్యాచ్‌లో అభిషేక్ ఈ అరుదైన ఘనతను సాధించాడు. ఈ మ్యాచ్‌లో సిక్సర్ కొట్టడం ద్వారా ఒకే క్యాలెండర్ ఇయర్‌లో అత్యధిక టీ20 అంతర్జాతీయ సిక్సర్లు బాదిన ఆటగాడిగా చరిత్ర సృష్టించాడు.2026 సంవత్సరంలో అభిషేక్ శర్మ ఇప్పటివరకు 69 సిక్సర్లు బాదాడు. తద్వారా 2022లో 68 సిక్సర్లతో సూర్యకుమార్ యాదవ్ నెలకొల్పిన రికార్డును అధిగమించాడు. ఈ జాబితాలో అభిషేక్ శర్మ (2025లో 54 సిక్సర్లు), ఇషాన్ కిషన్ (2026లో 52 సిక్సర్లు) తర్వాతి స్థానాల్లో ఉన్నారు. ఈ ఏడాది టీమిండియా మరో ఆరు టీ20 మ్యాచ్‌లు ఆడాల్సి ఉన్నందున, అభిషేక్ వంద సిక్సర్ల మైలురాయిని చేరుకునే అవకాశం ఉంది.ఇటీవలే జరిగిన గత మ్యాచ్‌లో అభిషేక్ మరో అరుదైన ఘనతను కూడా అందుకున్నాడు. టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో 2,000 పరుగులు పూర్తి చేసిన ఆరో భారత ఆటగాడిగా నిలిచాడు. ఈ క్లబ్‌లో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, హార్దిక్ పాండ్యా, కేఎల్ రాహుల్ వంటి దిగ్గజాలు ఉన్నారు.2026 సంవత్సరం అభిషేక్‌కు అద్భుతంగా కలిసివస్తోంది. ఈ ఏడాది ఇప్పటివరకు 33 మ్యాచ్‌లు ఆడి 29కి పైగా సగటుతో, 206 పైగా స్ట్రైక్ రేట్‌తో 950 పరుగులు చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఎనిమిది హాఫ్ సెంచరీలు ఉన్నాయి. టెస్ట్ ఆడే దేశాల తరఫున అత్యంత వేగవంతమైన టీ20 సెంచరీ కూడా అభిషేక్ పేరు మీదే ఉండటం విశేషం.అయితే, ఈ ప్రపంచ రికార్డు సృష్టించిన హైదరాబాద్ టీ20లో అభిషేక్ వ్యక్తిగతంగా పెద్దగా రాణించలేకపోయాడు. 24 బంతుల్లో 29 పరుగులు మాత్రమే చేసి ఔటయ్యాడు. ఈ మ్యాచ్‌లో భారత్ 24 పరుగుల తేడాతో ఓటమిపాలైంది.



# దశావతారాల కథ 'హైందవ'

బెల్లంకొండ సాయిశ్రీనివాస్ హీరోగా లుధీర్ బైరెడ్డి దర్శకత్వంలో రూపొందుతున్న మిస్టికల్ డివోషనల్ థ్రిల్లర్ 'హైందవ' నవంబర్ 27న విడుదలకానుంది. మహేష్ చందు నిర్మాత. సంయుక్త మీనన్ కథానాయిక. బుధవారం టీజర్‌ను ఆవిష్కరించారు. రంగాపురం అనే గ్రామంలోని పురాతన ఆలయంలో విగ్రహాలన్నీ మాయం అవుతాయి. అదే సమయంలో గ్రామంలో ఓ వ్యక్తి హత్యకు గురవుతాడు. ఈ కేసుని పరిశోధించడానికి దేవుడిపై నమ్మకం లేని ఓ పోలీస్ అధికారిని నియమిస్తారు. ఈ నేపథ్యంలో చోటుచేసుకునే ఆసక్తికరమైన సంఘటనలతో టీజర్ ఆద్యంతం ఆసక్తిని పెంచింది. అద్భుతమైన కథ, విజువల్స్‌తో కూడిన మిస్టికల్ థ్రిల్లర్ ఇదని, ప్రేక్షకులకు గొప్ప థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్‌ని అందిస్తుందని హీరో బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తెలిపారు. దశావతార గుడి నేపథ్యంలో జరిగే కథ ఇదని దర్శకుడు పేర్కొన్నారు.



# కథలు నచ్చక.. కాస్త విరామం!

తొమ్మిది నెలలుగా తాను ఒక్క చిత్రాన్ని కూడా అంగీకరించలేదని అగ్ర కథానాయిక మృణాల్ ఠాకూర్ స్పష్టం చేసింది. అల్లు అర్జున్ 'రాకా' చిత్రంలో ఈ భామ కీలక పాత్రను పోషిస్తుందనే వార్తలొస్తున్నాయి. ఈ నేపథ్యంలో మృణాల్ ఠాకూర్ తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. 'గత తొమ్మిది నెలలుగా ఏ సినిమాకూ సంతకం చేయలేదు. ఆఫర్లు బాగానే వస్తున్నాయి. కానీ కథలు నా మనసుకు నచ్చడం లేదు. అందుకే సినిమాలకు విరామం తీసుకున్నా. ఒక సినిమా కోసం మూడునాలుగు నెలల సమయాన్ని వెచ్చించాల్సి వస్తున్నది. అంత సమయాన్ని కేటాయిస్తున్నామంటే కథలో ఏదో ఒక ప్రత్యేకత ఉండాలి కదా' అని మృణాల్ ఠాకూర్ చెప్పుకొచ్చింది. 'రాకా' సినిమాలో మృణాల్ ఠాకూర్ నటిస్తున్నదని, ఆమె షూటింగ్‌లో కూడా పాల్గొంటున్నదని ముంబై సినీ వర్గాల్లో కథనాలు వెలువడ్డాయి. అయితే ఈ విషయంపై ఇప్పటివరకూ చిత్రబృందం ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు.



# 'కల్కి 2' సెట్స్‌లోకి రెబల్ స్టార్ ప్రభాస్.. త్వరలో ప్రారంభం కానున్న భారీ షెడ్యూల్!

పాన్ ఇండియా రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న మోస్ట్ అంటెసిపేటెడ్ సీక్వెల్ చిత్రం 'కల్కి 2898 ఏడీ -- పార్ట్ 2' షూటింగ్‌కు సంబంధించి క్రేజీ అప్‌డేట్ వచ్చింది. టాలెంటెడ్ డైరెక్టర్ నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సైన్స్ ఫిక్షన్ పౌరాణిక చిత్రంపై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. మొదటి భాగం ఘనవిజయం సాధించడంతో, దర్శకుడు నాగ్ అశ్విన్ ఈ సీక్వెల్‌ను మరింత ప్రతిష్టాత్మకంగా రూపొందిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన తదుపరి షెడ్యూల్ మరియు షూటింగ్ పనులు వేగంగా జరుగుతున్నాయి. అయితే ప్రభాస్ రేపటినుంచి ఈ సినిమా షూటింగ్ సెట్స్‌లో అడుగుపెట్టబోతున్నట్లు తెలుస్తుంది. ప్రభాస్ తన కీలక సన్నివేశాల షూటింగ్‌లో పాల్గొనబోతున్నాడు. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ లాంటి దిగ్గజ నటులు నటిస్తున్న ఈ ప్రాజెక్ట్‌ను 2027 నాటికి పూర్తి చేసి, భారీ స్థాయిలో ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ప్రభాస్ కొత్త షెడ్యూల్ అప్‌డేట్‌తో ఆయన అభిమానులు ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారు.

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040